ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 18
Friday 10 April 2026 | Vol.No 28 Issue No .18
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in



## గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

- పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష

హైదాబాద్,ఏప్రిల్ 9 : రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి

మిగతా 2లో..



# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

- రాజకీయాల్లో నిఖార్సయిన నేత
- జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్
- జగిత్యాలలో జీవన్‌తో భేటీ

జగిత్యాల,ఏప్రిల్9 : ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా

మిగతా 2లో..

# అక్షరమే ఆయుధంగా మలుచుకుని ఎదగాలి

- అంతరాలు లేని, ఆదర్శ సమాజం విద్య ద్వారానే సాధ్యం
- జూన్ రెండు నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహార పథకం,
- ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




మధిర, ఏప్రిల్ 9 ( విజన్ ఆంధ్ర ) : అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలి, ఏ ఆయుధం తెలంగాణ బిడ్డలను నిలబెట్టలేదు కేవలం అక్షరం ద్వారానే సమ సమాజం, అంతరాలు లేని ఆదర్శ సమాజం విద్య ద్వారానే సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. గురువారం ఆయన బోనకల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల (రావవవజూ౨) సర్వే ద్వారా కూడా స్పష్టమైనది అని తెలిపారు. రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డ అర్థాకలితో బడికి పోకూడదు అర్ధాకలితో బడికి పోయిన విద్యార్థి సరిగా పాఠాలను అర్థం చేసుకోలేడు, చదువుపై ఏకాగ్రత చూపలేడు, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు



మిగతా 2లో..

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

- గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా
- పొంగులేటిపై ఆరోపణలు కాదు.. దమ్ముంటే చర్చకు రావాలి
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,ఏప్రిల్9 :మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న

మిగతా 2లో..



## తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

- సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి
- స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్,ఏప్రిల్9 : అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే

మిగతా 2లో..



## తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

- మంత్రి సీతక్క వ్యాఖ్యలు

మహబూబాబాద్,ఏప్రిల్9 : తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం

మిగతా 2లో..

# కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం పనిచేస్తా

- కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు చింతిస్తున్న జనం
- 27 నెలలుగా కాంగ్రెస్‌లో క్షోభ అనుభవించాను
- మీడియాతో మాజీమంత్రి జీవన్ రెడ్డి ఆవేదన



జజగిత్యాల,ఏప్రిల్9 :తాను భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడవచ్చని అన్నారు. 27 నెలలుగా చాలా క్షోభ

మిగతా 2లో..

# పొంగులేటి కాదు..పొంగులూటీ

- బాంబులు పేలుతాయన్న బాంబులేటి
- అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు
- క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు
- నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే .. హైడ్రా ఎందుకు వెళ్లలేదు
- గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం

వనపర్తి,ఏప్రిల్9 : పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన

మిగతా 2లో..



# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

- భారీగా పోలింగ్ శాతం నమోదు
- అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం



న్యూఢిల్లీ,ఏప్రిల్ 9 : అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం

మిగతా 2లో..

## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

- శాంతియుత నిరసనలతో ఖండించాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



చిత్తూరు,ఏప్రిల్9 : పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు

మిగతా 2లో..

## మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు


- ఇప్పుడేమో మావిగన్ పేరుతో జోకర్‌గా మారారు
- వైఎస్సార్ పేరు తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు
- జగన్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల



అమరావతి,ఏప్రిల్9 : వైఎస్సార్ తన జీవిత కాలం వ్యతిరేకించిన బీజేపీకి దత్తపుత్రుడుగా జగన్

మిగతా 2లో..

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం



- 21 నెల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం
- జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి
- విభజన కన్నా జగన్ వల్లనే ఎపి నష్టపోయింది
- 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు
- బాపట్ల జిల్లా సూరేపల్లిలో పట్టా పుస్తకాలు అందచేత

బాపట్ల,ఏప్రిల్9 : ప్రజలకు సుపరిపాలన అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని..దానిని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఎన్నికల్లో చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని సీఎం విమర్శించారు.గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో పర్యటించిన సీఎం.. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విభజన కంటే వైసీపీ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయని.. దారిలో పెడుతున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో ప్రజల భూములపై కన్నేశారని.. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని మండి పడ్డారు. 'పట్టా పుస్తకంపై జగన్ ఫోటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫోటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు

మిగతా 2లో..

## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు తెలప వచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని ఎన్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. జన్మనిచ్చిన తల్లి ఊరు, దేశాన్ని ఎవరు మరువకూడదని చెప్పుకొచ్చారు. విద్యార్థులు యువత సోషల్ మీడియా ఊబిలో పడవద్దని సూచించారు. మనిషి జీవన ప్రమాణం మెరుగుపడాలంటే అందుకు అనుగుణంగా ఆహారపు అలవాట్లను కొనసాగించడం మంచిదని అన్నారు. విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం చదువుతోపాటు ఆటలకు ఇవ్వాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరోగ్యం కోసం తీసుకువచ్చిన యోగా కార్యక్రమాన్ని ప్రపంచ దేశాలు స్వాగతించాయని.. అమలు చేయడానికి శ్రీకారం చుట్టాయని ప్రస్తావించారు. తాను రాజకీయ వారసత్వానికి వ్యతిరేకినని.. కానీ సేవా కార్యక్రమాలు కొనసాగించే కుటుంబాల వారసత్వాన్ని ప్రోత్సహిస్తానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు

మారారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇదేనా వారసత్వం అంటే అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా జగన్ మిగిలారని సెటైర్లు గుప్పించారు. సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం, కన్నీళ్ల నుంచి పుట్టిందేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకుడు, మా నాన్న వైఎస్సార్ ప్రజాప్రస్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఈరోజుకి పదిలమని షర్మిల చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 9, 2003లో చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం దాక ప్రజాహితమే పరమావధిగా వైఎస్సార్ చేపట్టిన1457 కిలోమీటర్ల పాదయాత్ర సాగిందని తెలిపారు. ఈ పాదయాత్రకు 23 ఏళ్లని చెప్పారు. వారసులమని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పేరును వాడుకున్నారు తప్పితే.. ఆయన ఆశయాలకు వారసులు ఎందుకు కాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. వైసీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే జగన్ సీఎం అయ్యాక కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ లైన్ వాడుకోవడం తప్పిస్తే, పూర్తి మద్యపాన నిషేధమని మాట ఇచ్చి, కల్తీ మద్యం అమ్మి 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు చేశారని షర్మిల ప్రశ్నించారు. వారసులమని చెప్పుకొనే జగన్ కేవలం వైయస్సార్ పేరును మాత్రమే వాడుకున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ భావజాలం ఉంటే జలయజ్ఞం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 'వైఎస్ఆర్ వ్యతిరేకించిన భాజపాకి దత్తపుత్రుడిగా ఎందుకు మారారు? ఎస్సీలు, క్రైస్తవులపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారు? మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలారు. వైయస్సార్ హయాంలో రాష్ట్రంలోనే ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే మౌనంగా ఎందుకున్నారని షర్మిల ప్రశ్నించారు.

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్-అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

## తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్ధిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## గోదావరి పుష్కరాల్లో ప్రత్ఏక సదుపాయాలు

బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్లాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

# అక్షరమే ఆయుధంగా మలుచుకుని ఎదగాలి

విద్యార్థుల మనసుకు ఎక్కువ ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 20 లక్షల మంది విద్యార్థులకు రానున్న జూన్ రెండు నుంచి అల్పాహార పథకం ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెడుతుంది ఈ పెట్టుబడి ఏది వృధా కాకూడదని ఆయన కోరారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతిబిడ్డ తాను ఎంతవరకు చదువుకుంటే అంతవరకు సౌకర్యాలు కల్పించాలని, అద్భుతమైన మానవ వనరులుగా మన విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యాశాఖను చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి వారికి కావలసిన సౌకర్యాలు అన్ని కల్పిద్దామని తనతో స్పష్టం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ బాగా చదువుకోవాలి ఆర్థిక వసతులు లేక, తల్లిదండ్రులు సహాయం చేయక చదువుకోలేకపోయాం అనే బాధ రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డకు ఉండొద్దు కార్పొరేట్ వసతులతో కూడిన విద్యను రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రాష్ట్రం బాగుపడాలని కోరి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం అయితే దురదృష్టవశాత్తు గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నవారు సమృద్ధిగా ఉన్న రాష్ట్ర వనరులను దేనికోసం ఖర్చు పెట్టాలో దానికి ఖర్చు పెట్టకపోవడంతో రాష్ట్రం దోపిడీకి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పుట్టిన బిడ్డలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో విద్యను బోధించేందుకు రాష్ట్రంలో ఒకేసారి 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ప్రతి పాఠశాలను 100 కోట్ల పెట్టుబడితో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాం అన్నారు. ఇంగ్లీష్ మీడియం లో బోధన, క్రీడా సౌకర్యాలు, డిజిటల్ బోధన పరికరాలు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అక్కడే ఉండేలా క్వార్టర్లు సైతం నిర్మిస్తున్నామని వివరించారు. అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట చదువుకొని ఒక వసుదైక కుటుంబ భావన ఏర్పాటు చేసేందుకు ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ఆలోచనలను అర్థం చేసుకొని సహకరించాలని డిప్యూటీ సీఎం కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తోపాటు రానున్న విద్యా సంవత్సరం నుంచి ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. మొత్తం 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మిస్తున్నాం, సెమీ రెసిడెన్షియల్ విధానంలో ఈ పాఠశాలలు కొనసాగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు కూలీ నాలి చేసుకుని వచ్చిన సంపాదనతో గ్రామానికి వచ్చే ప్రైవేటు పాఠశాల బస్సులో తమ పిల్లలను రెడీ చేసి పంపుతున్నారు వారు ఆర్థికంగా భారానికి గురవుతున్నారని ప్రభుత్వం గుర్తించి వారికి చేయూతను ఇచ్చేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వాహనాలు ఉదయాన్నే గ్రామాల నుంచి విద్యార్థులను తీసుకొని వస్తాయి, విద్యార్థులు రాగానే వారికి అల్పాహారం ఉచితంగా అందిస్తాం, మధ్యలో వారంలో మూడు రోజులపాటు పాలు, మూడు రోజులు పాటు రాగి జావా వంటి పోషక పదార్థాలు అందిస్తామని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనం విద్యాబుద్ధులు నేర్పడం, సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత విద్యార్థులను వారి ఇళ్ల వద్ద ఉచిత రవాణా సౌకర్యంతో దించి వస్తాయి అని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో నాణ్యమైన పోషక ఆహారంతో పాటు, క్రీడా సౌకర్యాలు, కంప్యూటర్, డిజిటల్ ఎడ్యుకేషన్ వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కంటే ఉన్నతంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఉండబోతున్నాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు పేద, మధ్యతరగతి వర్గాలు ఫీజుల పేరిట చేసే ఖర్చును ఆదా చేసి ఆయా కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరచడంతో పాటు పేద, మధ్యతరగతి వర్గాలకు ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. పిల్లలు బాగా చదువుకునేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తనకు తెలిసిన మిత్రులతో మాట్లాడి అమ్మ ఫౌండేషన్ ద్వారా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు, ఎర్రుపాలెం మండలాల్లో ఈరోజు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

# పొంగులేటి కాదు..పొంగులూటీ

ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమిని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుంది. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ రావు ప్రశ్నించారు.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం

ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతినెలా 9న ఒక ప్రాంతంలో రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తామని.. జులై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. 2027 మార్చి నాటికి కోటి 12లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రికార్డులు మారుస్తున్నామని చెప్పారు. రైతులకు ఇస్తున్న పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరన్నారు. కరెన్సీకి వాడే టెక్నాలజీని పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడామని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశామని సీఎం తెలిపారు. 22ఏ నుంచి మీ భూములు తొలగిస్తామని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. భూ రిజిస్ట్రేషన్ల పద్ధతిలో కూడా మార్పులు తీసుకొస్తామన్నారు. తల్లిని కోర్టుకు ఈడ్చిన వ్యక్తి మనకు ఆదర్శం కాకూడదని సీఎం అన్నారు. సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. భూమి నుంచి వచ్చే ఆదాయమే కాకుండా.. సముద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులు చేసిందని.. ప్రతి దానిపైనా అప్పులు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. ఆనాడు హైదరాబాద్‌ను డెవలప్ చేశానని.. ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్నీ ఆలోచించే రాజధానికి అమరావతి పేరు పెట్టానని స్పష్టం చేశారు. 'ప్రజా రాజధాని.. దేవతల రాజధాని.. అమరావతి' అని పేర్కొన్నారు. ఆనాడు బాబాయ్‌ని చంపి.. ఆ నేరం తనపై వేశారని సీఎం మండిపడ్డారు. అమరావతిపై జగన్ కక్షగట్టారని.. ఆనాడు ఆడబిడ్డలను వేధించారన్నారు. డ్రోన్లతో ఆడబిడ్డలను వీడియోలు తీశారని, లాఠీలతో కొట్టించారని గుర్తుచేశారు. అమరావతి విషయంలో న్యాయం, ధర్మం, చట్టం గెలిచిందన్నారు. ప్రాంతాలు, కులాలతో రాజకీయం చేస్తే గెలవలేమని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు జగన్ ఒక్కడే సైకో అనుకున్నామని.. వైసీపీ నేతలంతా సైకోలుగా మారారని వ్యాఖ్యానించారు. 'నీలాంటి వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి ఆగదు' అని స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే విధ్వంసం చేశారని... ప్రతిపక్షంలో ఉంటే బెదిరిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలనుకుంటే.. దాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం పనిచేస్తా



అనుభవించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యాను. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ఓటేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది. కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినా.. కాంగ్రెస్‌లోనే కొనసాగా. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తా అని జీవన్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ సూచన మేరకు కేటీఆర్ తన ఇంటికి పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆర్ఎస్ లో చేరుతానని వెల్లడించారు జీవన్ రెడ్డి. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం భావోద్వేగానికి గురి చేసిందని.. ఇవాళ బీఆర్ఎస్ తో కలవడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. గత 20 మాసాలుగా అవమానాలు తట్టుకుని ఓపిక పట్టానని అన్నారు. ఎందరి ప్రభుత్వాలో చూశాను.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం తిరోగమన దిశలో ఉందని అన్నారు జీవన్ రెడ్డి. ప్రజాభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని..కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. కేసీఆర్, జీవన్ రెడ్డి మధ్య నాలుగు దశాబ్దాలకుపైగా స్నేహం ఉంది. గతంలోనూ ఆయన్ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించాం. కాంగ్రెస్‌తో అనుబంధం వల్ల జీవన్‌రెడ్డి గతంలో పార్టీ మారలేదు. ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాం. రెండ్రోజుల్లో కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారు. రైతులకు రూ.27 వేల కోట్ల రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారు. హామీలు అమలు చేయకుండా అనవసర మాటలు మాట్లాడుతున్నారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి భాషపై జనాల్లో చర్చ జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.

## కాంగ్రెస్ 'జన' జాతర: కండువా కప్పుకున్న 200 మంది కార్యకర్తలు



పెన్ పహాడ్, ఏప్రిల్ 9( విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని ధర్మపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొలికొండ మనోహర్ నేతృత్వంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ సంచలనం సృష్టించారు. ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు సమక్షంలో ఈ భారీ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. పార్టీలోకి వచ్చిన వారందరికీ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాయం సురేందర్ రెడ్డిని నాయకులు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా రంజక పాలన, సిద్ధాంతాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని కొనియాడారు. కార్యకర్తలే పార్టీకి బలమని, ధర్మపురం వేదికగా జరిగిన ఈ చేరికలు మండలంలో పార్టీకి మరింత ఊపునిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సుంకరి సుజాత, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు లసంయుక్త మీడియా సమావేశం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 08 , (విజన్ ఆంధ్ర) జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఆదిలాబాద్ లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉన్నది. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉంది.

ఈ విషయంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ , విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో కలిసి చర్చించారు. ఈ సమావేశంలో.. ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ , ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తోపాటుగా.. సివిల్ ఏవియేషన్ అధికారులు, డిఫెన్స్ అధికారులు వికాస్ రాజ్ , ఆదిలాబాద్ కలెక్టర్.. కే రామ్మోహన్ నాయుడుఆదిలాబాద్ విమానా శ్రయానికి సంబంధించి.. ఇవాళ కీలకమైన సమావేశం జరిగింది. ఎప్పటినుంచో తెలంగాణలో ఒకే విమానాశ్రయం ఉంది. కేవలం హైదరాబాద్ ఒక్కటే ఉంది. మిగిలిన ప్రాంతాల్లోనూ విమానాశ్రయాలుండాలనేది తెలంగాణ ప్రజల ఆకాంక్ష. దీనికి తగ్గట్లుగానే.. ఫీజిబిలిటీకి తగ్గట్లుగా విమానాశ్రయాలు నిర్మించాలనేది ప్రధానమంత్రి ఆలోచన. అందులో భాగంగా.. వరంగల్ లో విమానాశ్రయానికి అడుగులు ముందుకు వేస్తున్నాం. మరో మూడు నెలల్లో దీనికి ఫౌండేషన్ వేయబోతున్నాం. తెలంగాణకు ముఖద్వారమైన.. ఆదిలాబాద్ లోనూ.. పర్యాటకానికి, వివిధ వాణిజ్య కార్యక్రమాలను ప్రోత్సహించేలా.. విమానాశ్రయం రావాలని చిరకాల డిమాండ్. కిషన్ రెడ్డి తో నిరంతరం చర్చిస్తూ.. వివిధ ఫీజిబుల్ ప్రాంతాల్లో విమానాశ్రయాల నిర్మాణంపై దృష్టిసారించాం. ఇందులో భాగంగా.. ఆదిలాబాద్ లో.. 360 ఎకరాలకు సంబంధించిన డిఫెన్స్ స్థలంలో.... విమానాశ్రయం నిర్మించాలనుకున్నాం. గతేడాది.. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో.. డిఫెన్స్ మినిస్టర్ ని కలిశాం. దీనికి డిఫెన్స్ మినిస్ట్రీ అంగీకారం తెలిపింది. ఈ స్థలంలో ప్రజానీకం కోసం విమానాశ్రయానికి అంగీకారం తెలిపింది. ఆదిలాబాద్ లో విమానాశ్రయానికి అదనంగా మరో 450 ఎకరాల స్థలం అవసరం. రాష్ట్ర ప్రభుత్వానికి భూసేకరణ డిమాండ్ ఇచ్చాం.

దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించింది. రాజ్ నాథ్ సింగ్ .. సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు.

విమానాశ్రయానికి సంబంధించి కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.

మొదట దీన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించాలని అనుకున్నాం. కానీ డిఫెన్స్ మినిస్ట్రీకి వ్యూహాత్మకమైన ప్రాంతం కావడం, వైమానిక దళం ట్రైనింగ్ కు కీలకమైన ప్రాంతం కావడంతో.. ఈ విమానాశ్రయాన్ని డిఫెన్స్ మినిస్ట్రీ నిర్మించాలని నిర్ణయించింది. దీంట్లో ఒక పక్కన సామాన్య ప్రజలకోసం విమానసేవల టర్మినల్ ను ఎయిర్ పోర్ట్ అథారిటీ నిర్మించనుంది. సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ, డిఫెన్స్ మినిస్ట్రీ, రాష్ట్ర ప్రభుత్వం కలిసి.. ఏప్రిల్ 17 నాడు క్షేత్రస్థాయిలో ఓ ఎల్ ఎస్ ( అబ్స్టాకిల్ లిమిటేషన్ సర్వే ) సర్వే చేసిన తర్వాత.. రన్ వే ఓరియంటేషన్ పై నిర్ణయం తీసుకుంటారు. ఆ ఫీల్డ్ విజిట్ తర్వాత.. డిఫెన్స్ తర్వాత మాస్టర్ ప్లాన్ కు అంగీకారం తెలియజేస్తారు. ఆ తర్వాత ఫౌండేషన్ కు ప్లాన్ చేస్తాం. ఇందుకు అవసరమైన 450 ఎకరాల స్థలాన్ని అప్పజెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. వారికి సమాచారం ఇచ్చాం. వారు దానికి అంగీకారం తెలిపారు. చాలా సానుకూలంగా మీటింగ్ జరిగింది.

వీలైనంత త్వరగా.. ఈ విమానాశ్రయానికి భూమిపూజ చేసుకుంటాం. అన్ని డిపార్ట్ మెంట్స్ కలిసి సమావేశమైనప్పుడే.. ఏమైనా చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం అవుతాయి. ఇవాళ్టి సమావేశంలో.. సానుకూలంగా ఫలితం వచ్చింది. భూసేకరణలో ఎలాంటి సమస్యలు లేవని ఎంపీ నగేశ్ , ఎమ్మెల్యే పాయల్ శంకర్ చెప్పారు. ఆదిలాబాద్ చాలా ఐడియల్ లొకేషన్. భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉన్న ప్రాంతం ఇది. ఒక కమర్షియల్ హబ్ గా డెవలప్ అయ్యే అవకాశం ఉంది. జేవర్ విమానాశ్రయం.. యూపీ ప్రభుత్వం పీపీపీ మోడల్ లో చేసుకుంది.

కేంద్ర ప్రభుత్వం డెవలప్ చేయాలంటే.. రాష్ట్రం భూమిని మాకు అప్పగించాలి. ఆదిలాబాద్ విషయంలో.. డిఫెన్స్ కు భూమి ఉంది. కాబట్టి దాన్ని రక్షణ శాఖకు.. అప్పగిస్తే.. వారు నిర్మించి.. అక్కడ సివిల్ ఆపరేషన్స్ కు అవకాశం ఇస్తారు. ఇలాంటి 36 విమానాశ్రయాలు దేశవ్యాప్తంగా ఉన్నాయి. పెద్దపల్లిలో.. ఒక సైట్ ను ప్రతిపాదిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం పంపించింది. మా ఫీజిబిలిటీ రిపోర్టులోనూ అనుకూలంగా వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక సమాధానం వచ్చిన తర్వాత ముందుకెళ్తాం. విమానాశ్రయానికి 600 నుంచి 700 ఎకరాలు అవసరం. పెద్ద పెద్ద విమానాశ్రయాలు భవిష్యత్ కోసం కావాలంటే.. కనీసం 1200 ఎకరాలు అవసరం అవుతాయి. కొత్తగూడెంకు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన స్థలం.. ఫీజిబుల్ కాదు. ఈ విషయాన్ని వారికి తెలియజేశాం.

# అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర)జిల్లాలో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసి, పిల్లల సంక్షేమం కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ కార్యక్రమాల అమలు,పిల్లల సంక్షేమం,పోషకాహారం, బాల్య వివాహాల నివారణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని,ప్రతి సిబ్బంది తమ బాధ్యతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. పోషకాహార లోపంతో ఉన్న సామ్,మామ్ పిల్లలను ముందుగానే గుర్తించి వారికి ప్రత్యేక పోషకాహార సేవలు అందిస్తూ,వారి సంఖ్యను గణనీయంగా తగ్గించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎదుగుదల లోపం ఉన్నవారికి పౌష్టికాహారం మరియు అవసరమైన వైద్య సేవలు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,వారు సురక్షితంగా ఇంటికి చేరేవరకు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. కేంద్రాల్లో అందించే ఆహార పదార్థాల నాణ్యతను కచ్చితంగా పాటిస్తూ, బ్యాచ్ వారీగా సరైన విధంగా పంపిణీ చేయాలని,స్టాక్ రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో శిశు, మాత మరణాల రేటును తగ్గించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో తాగునీరు, పరిశుభ్రత,హ్యాండ్‌వాష్ అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని సూచించారు. బాల్య వివాహాల నివారణకు అధికారులు,పంచాయతీ సెక్రటరీలు, ప్రజాప్రతినిధులు కలిసి గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌పై విస్తృత అవగాహన కల్పించి, సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించాలని ఆదేశించారు. అలాగే సఖి కేంద్రాల సేవలపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. సఖి టీమ్, జిల్లా బాలల సంరక్షణ కమిటీతో సమన్వయం చేసుకుని గ్రామ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలను సమయానికి తెరచి చిన్నారులకు సేవలను క్రమబద్ధంగా అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంక్షేమానికి ఉత్తమ విధానాలు అమలు చేసిన సిబ్బందిని గుర్తించి సత్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, సీడీపీవోలు, సూపర్వైజర్ లు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటు కావడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 239 ప్రకారం 2022 లో జారీచేసిన అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఏప్రిల్ 30 తో ముగుస్తున్నందున మే, 1వ తేదీ నుండి 2 సంవత్సరాల కాల పరిమితితో కూడిన కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున జర్నలిస్టులు తేది: 12-4-2026 లోపు తప్పులు లేకుండా అన్ని ధృపత్రాలతో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. తేది: 12-4-2026 సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను మాత్రమే మొదటి అక్రిడేషన్ జాబితా కింద పరిగణనలోకి తీసుకొని జిల్లా కమిటీ ద్వారా పరిశీలన చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయబడును. నిర్ణీత గడువు తర్వాత దరఖాస్తు చేసుకున్న వారిని రెండవ జాబితాలో పరిశీలించబడుననీ తెలియజేశారు.

# గ్రంథాలయంలో సకల సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి, అక్కడ భవనంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇటీవల గ్రంథాలయ భవనంలో చేపట్టిన మొదటి అంతస్తు నిర్మాణ పనులు మరియు మరమ్మత్తు పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ ఏర్పాట్లపై చర్చించారు. త్వరలోనే నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్, గ్రంథాలయానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులకు అన్ని వసతులు సమకూర్చాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను సరైన రీతిలో వినియోగించుకునేలా సంబంధిత అధికారులను సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్


## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ సిబ్బందికి ఆదేశం



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సిటీ స్కాన్ కేంద్రం సందర్శనవనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) నిధులతో అందించిన సిటీ స్కాన్ యంత్రాన్ని పరిశీలించారు. రోగులకు సిటీ స్కాన్ యంత్రం ద్వారా మెరుగైన సేవలను అందించాలని, స్కానింగ్ అనంతరం రోగులకు నివేదికలను సమయానికి అందించాలని వైద్యులను ఆదేశించారు. త్వరలోనే సిటీ స్కాన్ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు తేదీ ఖరారు చేయడం జరుగుతుందని అందుకు తగ్గట్టు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిజిహెచ్ సూపర్డెంట్ అరుణ కుమారి ఆర్ఎంవో రెడ్డి కుమారి, ఇతర వైద్యులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న డా. రాచాల యుగంధర్ గౌడ్



ంవనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్ గురువారం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉదయం తిరుమలకు చేరుకున్న ఆయన, వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల రాచాల మీడియాతో మాట్లాడారు. వనపర్తి జిల్లా ప్రజలతో పాటు, తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచాల యుగంధర్ గౌడ్‌తో పాటు నాయకులు దివాకర్ గౌడ్, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు స్మార్ట్ సేవలు

## మొబైల్స్ పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింత వేగంగా తీసుకెళ్లడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో ఐసిడిఎస్ (ఐసీడీస్ ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లకు ఆయన స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.ఐఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు మరియు లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఈ మొబైల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య గణాంకాలను నమోదు చేయడంలో ఇకపై జాప్యం ఉండదని ఆయన పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ల పంపిణీ పట్ల అంగన్వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేస్తూ, తమ పని భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జములమ్మ, పర్వీన్ షకీల్, తాటికొండ కృష్ణ, శివ సాయి, భాగ్యలక్ష్మి శివ, శివ ప్రసాద్ రెడ్డి, హరి శంకర్ నాయుడు, మన్యం, సిడిపిఓ సభిత, అంగన్వాడీ టీచర్లు భారతమ్మ, వెంకటేశ్వరమ్మ,పి.నిర్మల, ఉమామహేశ్వరి, ప్రేమలత, స్వర్ణలత, రాధమ్మ, స్వరూప రాణి పాల్గొన్నారు

# నేడు మంత్రి పొంగులేటి పర్యటన



నేలకొండపల్లి, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) :రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి, కూసుమంచి మండలాలలో శుక్రవారం పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... కూసుమంచి మండలం లో వెంకటాపురం లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం. చేగొమ్మ లో సొసైటీ గోదాం ప్రారంభం. కూసుమంచి క్యాంపు కార్యాలయం లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించనున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం లో గురుకుల పాఠశాల భవనం మరమ్మతుల కు శంఖుస్థాపన చేస్తారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకురాలు పాకనాటి సంగీత ను అదే విధంగా ఇటీవల మృతి చెందిన సిలివేరు సీతారావమ్మ కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు " తెలిపారు. నేలకొండపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని నాచేపల్లి, బైరవునిపల్లి, గువ్వలగూడెం, అప్పలనరసింహాపురం, కట్టుకాచారాం గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. కావునా కార్యకర్తలు, నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పర్యటన ను విజయవంతం చేయాలని కోరారు.

# వనపర్తిలో 'అంబలి కేంద్రం' ప్రారంభం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవ



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ఎండలు మండిపోతున్న నేపథ్యంలో సామాన్య ప్రజల, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మానవీయతను చాటుకున్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆయన సౌజన్యంతో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ పుట్టపాగ మాధవి రమేష్, వైస్ చైర్మన్ వాకిటి మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కలిసి ఘనంగా ప్రారంభించారు.ం"మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మేఘారెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం. పేదలకు, బాటసారులకు ఈ అంబలి కేంద్రం ఎంతో ఊరటనిస్తుందని వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల తిరుపతయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, కదిలే రాములు తో పాటు క్యాంపు కార్యాలయం సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కి కలిసికట్టుగా సహకరించాలి: మేయర్ మధుకర్


## మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక గురువారం జరిగింది. కార్యాలయంలో మేయర్ ధరణి మధుకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలువల జగన్మోహన్రావు, జుబేర్ అహ్మద్, బెంజిమెన్, కొండ పద్మ శేఖర్, తుబుస్సుమ్ లను ఎన్నుకున్నారు. వారికి కమిషనర్ అన్వేష్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మేయర్ మధుకర్ మాట్లాడుతూ కార్పొరేషన్ లో అభివృద్ధి కి పాలకవర్గ సమావేశాల్లో కో ఆప్షన్ సభ్యులు తమ అనుభవం నేపథ్యంలో విలువైన సలహాలు సూచనలు ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. తమ పట్ల నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆశయాలకు అనుగుణంగా మున్సిపల్ కార్పొరేషన్ గ్రేడ్ వన్ స్థాయికి వెళ్లేలా సలహాలు సూచనలు ఇస్తామని కోఆప్షన్ సభ్యులు అన్నారు. వారి సేవలను సద్వినియోగం చేసుకుంటామని కార్పొరేటర్లు తెలిపారు. కో ఆప్షన్ సభ్యులను మేయర్ తోపాటు, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, కమిషనర్, కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు.

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



హౌవనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి హాల్లో జిల్లా కలెక్టర్ భూభారతి పెండింగ్ అప్లికేషన్లు సహ సాదాబైనామ అప్లికేషన్ల అంశంపై అన్ని మండలాలు తహసిల్దార్లు ఇతర రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ ఫైల్స్ ను కలెక్టర్ లాగిన్ కు పంపడంతో పాటు వాటి యొక్క ఫిజికల్ ఫైల్స్ కూడా పంపాలని సూచించారు. అలాగే సాదా బైనామా దరఖాస్తులను జీ ఓ 76, 77 ప్రకారం నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములకు సంబంధించి అన్ని మండలాల్లో తహసిల్దార్ ల వద్ద ప్రత్యేకంగా జాబితా సిద్ధం చేసి ఉంచుకోవాలని చెప్పారు. అదేవిధంగా త్వరలో ప్రారంభం కానున్న జనగణన ప్రక్రియలో భాగంగా తహసీల్దార్లు తమ సీఎంఎంఎస్ లాగిన్ లో హెచ్ ఎల్ బి లను ( హౌస్ లిస్టింగ్ బ్లాక్ ) క్రియేట్ చేయడం మొదలుపెట్టాలన్నారు. చిన్న గ్రామాలను గుర్తించి వాటిని త్వరగా హెచ్ ఎల్ బిలు క్రియేట్ చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, అన్ని మండలాల తహసిల్దార్లు ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నారుమడులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ఆదేశం**
**రాబోయే వర్షాకాలానికి మొక్కలను సిద్ధం చేయాలని సూచన**

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాబోయే వర్షాకాలానికి అవసరమైన మొక్కలను సమృద్ధిగా సిద్ధం చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ తెలిపారు. గురువారం ఘనపూర్ మండలం పరిధిలోని మల్క్ మియాన్ పల్లి గ్రామంలో వైకుంఠధామం, నర్సరీతో పాటు ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మరియు జిల్లా పంచాయతీ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వైకుంఠధామంలో కల్పిస్తున్న వసతులను పరిశీలించినట్లు తెలిపారు. వైకుంఠధామంలో అంత్యక్రియలు కేవలం దహన విధానంలోనే నిర్వహించాలని, పూడ్చివేతలు చేయకూడదని సూచించారు. అలాగే నర్సరీలో



మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రాబోయే వర్షాకాలానికి అవసరమైన మొక్కలను సమృద్ధిగా సిద్ధం చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులపై మాట్లాడుతూ, కూలీలకు ఎండాకాలంలో పని ప్రదేశాల్లో టెంట్ ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని, ాాా ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే కూలీలకు కొలతల ప్రకారం సమయానికి వేతనాలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మండల ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 14 బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతు సభ కరపత్ర ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నగారు తెలంగాణ విద్యార్థి ఉద్యమ రథసారధి డాక్టర్ పిడమర్తి రవన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు చందర్ నాయక్ నక్క మహేష్ జో గణేష్ బూరెల్లి సురేష్ కళాకారుడు పిడమర్తి రాంబాబు ఖఖ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మల్లేష్ సతీష్ పాల్గొన్నారు



## రోడ్డు భద్రత – ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా కలెక్టర్

**13 నుండి 18 వరకు 'అరైవ్ అలైవ్' వారోత్సవాలు**
**పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశం**

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి తో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. ఏప్రిల్ 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు వారం రోజులపాటు రోడ్డు భద్రతపై రోజువారి కార్యక్రమాలను



నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. తద్వారా రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. గ్రామస్థాయి నుండే హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, రోడ్డు భద్రత నియమాలు పాటించడంపై ప్రతిజ్ఞలు చేయించాలని సూచించారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 13వ తేదీన గ్రామీణ స్థాయిలో రోడ్డు భద్రత కోసం కమిటీలు వేసి, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు, డ్రైవర్లకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీన స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ట్రాఫిక్ నియమాలు పాటించని వారికి, రోడ్డు భద్రత నియమాలు పాటించని వారికి చలానాలు కఠినంగా విధించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ కరెక్ట్ గా పాటించే వారికి ప్రోత్సాహం చేయాలన్నారు. చిన్నారులతో ట్రాఫిక్ నియమాలపై ప్రతిజ్ఞ చేయించడం, సామాజిక మాధ్యమాల ద్వారా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో డిఎస్పి బాలాజీ నాయక్, ఆర్ అండ్ బి డిఈ దేశ్యా నాయక్, డీఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, డి టి ఓ మానస, డిపిఓ రఘునాథ్, డివైఎస్ ఓ సుధీర్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం లో ఆదివాసి పోరుబిడ్డ రాంజీ గోండ్ 166 వ వర్ధంతి వేడుకలు పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 09, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో ఆదివాసి పోరుబిడ్డ రాంజీ గోండ్ 166వ వర్ధంతి వేడుకలను ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం బస్టాండ్ ఎదుట ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ హాజరై ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నేతలు పలు సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా.... వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లా అంటే అడువుల జిల్లానే కాకుండా ఆదివాసుల జిల్లా అని గుర్తు చేశారు. వారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని పేర్కొన్నారు. దేశ స్వతంత్ర్య సమరంలో రాంజీగోండ్ పాత్ర కీలకమన్నారు. స్వతంత్ర్య ఉద్యమంతో పాటు ఆదివాసుల హక్కుల కోసం కూడా పోరాడారని గుర్తు చేశారు. చిన్నచిన్న సమస్యలకే ఆత్మహత్యలు చేసుకునే వారు స్వతంత్ర్య సమర యోధులను ధైర్యసాహలను స్పూర్తిగా తీసుకుంటే ఎంతటి సమస్యనైన సాధించవచ్చని తెలిపారు. అదే విధంగా ఆదివాసీ నాయకులు పలు సమస్యలను తెలియజేశారని వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మడావి రాజు, సిడం రాంకిషన్, కుర్సుంగ తనాజీ, గేడం మాదవ్, జంగు పటేల్, దుర్వ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం



శేరిలింగంపల్లి .ఏప్రిల్ 9 :(విజన్ ఆంధ్ర) బూత్ కమిటీలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మద్దతు కోరుతూ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలి...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ఈరోజు మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ ,రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్ మరియు ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళు సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించాలని కోరారు, నాయకులు ,కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,అశోక్ కురుమ,రవీందర్ రావు, బుచ్చిరెడ్డి,వసంత్ యాదవ్, కేశవరావు , రామరాజు రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, మాణిక్ రావు, కృష్ణశీ రాజు,రాజేష్ గౌడ్, పద్మ, సింధు రెడ్డి,బిందు ,విజయలక్ష్మి,దుర్గాప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.

## టీఎస్ఎస్డీసీ చైర్మన్ అన్వేష్ రెడ్డికి వినతి

**రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరిన డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ జాదవ్ నరేష్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 09, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (తెలంగాణ స్టేట్ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్) చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన సుంకేట అన్వేష్ రెడ్డి ని గురువారం డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ జాదవ్ నరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు రైతు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఎరైతులకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందేలా చూడాలని, విత్తన సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ను కోరారు. అనంతరం అన్వేష్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఎఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, జిల్లా నాయకులు మల్లేష్, జాదవ్ వసంత్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిటికల్ కేర్ విభాగం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన

### ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





శేరిలింగంపల్లి. ఏప్రిల్ 9 :(విజన్ ఆంధ్ర)కొండాపూర్ జిల్లా ఆసుపత్రి లో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనం నిర్మాణం పనులకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ,వైద్య కుటుంబ సంక్షేమ ,సైన్స్ & టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా ఐఏఎస్ లలిత దేవి రాజేంద్రనగర్ =ఐూ వెంకట్ రెడ్డి తహసీల్దార్ మహిపాల్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు హామీద్ పటేల్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీక్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపనం తర్వాత.. కొండాపూర్ హాస్పిటల్, డయాగ్నస్టిక్స్ హబ్ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిఏసి చైర్మన్ గాంధీ సందర్శించారు.వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, తదితర అంశాలపై పేషెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని మన నియోజకవర్గ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని , పేద ,మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స కు అవసరయ్యే నాణ్యమైన వైద్యం అందించే దిశగా ముందడుగు వేస్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అన్ని హంగులతో ,సకల సౌకర్యాల తో నిర్మించి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ,నాణ్యత విషయం లో ఎక్కడా రాజీపడకూడదని పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "రైతులు మద్దతు ధర పొందడమే ప్రభుత్వ లక్ష్యం"

### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

పెన్ పహాడ్, ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర)మండల పరిధిలోని అనాజిపురం, మాచారం,ధర్మాపురం గ్రామ పంచాయతీలలో గురువారం ఐకెపి (×ఖూ) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తహసిల్దార్ రాజశేఖర్తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ప్రతి గింజకు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధరను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దళారుల చేతుల్లో మోసపోకుండా, రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని ఆయన కోరారు. తహసిల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ, ఈ కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని, కొనుగోలు ప్రక్రియ వేగంగా జరిగేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్థి కేశవులు, ఆయా గ్రామాల సర్పంచ్లు అనుమల పూరి నాగయ్య (అనాజిపురం),సర్పంచ్ ఇటికల శ్రీను(మాచారం ),ఉప సర్పంచ్ స్వప్న భరత్ రెడ్డి, అని రెడ్డి



సరిత సందీప్ రెడ్డి, అధికారుల తరపున ఏపీఎం అంజయ్య, ఏవో అనిల్ కుమార్, ఎంపీఓ రాజేశ్వర్, ఏఈఓ మురళి, జీపీఓ చంద్రకళ, సంఘ బంధం అధ్యక్షురాలు అన్నమేరి, వీఓఏ ధనలక్ష్మి, జయమ్మ, సునీత, సుజాత ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదం : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, ఏప్రిల్ 9, (విజన్ ఆంధ్ర): వేసవి కాలంలో ఎండల బారిన వెళ్ళే ప్రయాణికులు, పాదచారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బొల్లారం బజార్ మార్కెట్లో సామాజిక సేవ సమితి చైర్మన్ నర్ల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయనతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం మార్కెట్ కు వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు ఎంతో బాసటగా ఉంటుందని తెలిపారు. సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవలు అందిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయనను, ఎమ్మెల్యే అభినందించారు. తదనంతరం లేబర్ కార్డ్స్,

ఈశ్రమ్ కార్డ్స్ ,ఆబా కార్డ్స్ లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోఆర్డినేటర్ బ్రహ్మంతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో క్రాంతి, జ్యోతి ,శిరీష, స్థానిక బీఆర్ ఎస్ నాయకులు డోలి రమేష్, మధుసుదన్ రెడ్డి, ఢిల్లీ పరమేష్,చరణ్ గిరి, రాజు, విజయ్ కుమార్, నర్సింగ్ రావు, శంకర్ రెడ్డి ,మహేష్, వెంకటేష్, అతిక్ పాష, వంశీ, సరిత రమేష్, సులోచన, శారద తదితరులు పాల్గొన్నారు.

## నామినల్ మస్టర్ రోల్ కార్మికులకు పనికి తగ్గ వేతనం అందహించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 09,(విజన్ ఆంధ్రా); జిల్లాలో పనిచేస్తున్న నామినల్ మస్టర్ రోల్ (ఎన్ఎంఆర్) కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని తన ఛాంబర్ లో, గురువారం, ఎన్ఎంఆర్ వేజెస్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా దినసరి కార్మికుల చేతనాల పెంపు గురించి చర్చించారు. 2024 – 25 సంవత్సరానికి గాను 15 శాతం, 2025 – 26 సంవత్సరానికి 10 శాతం, 2026 – 27 సంవత్సరానికి 5 శాతం వేతనాలు పెంచారు. కార్మికుల శ్రమకు తగిన వేతనం ఇవ్వడం ద్వారా వారిని గౌరవించినవారిమౌతామని కలెక్టర్ తెలిపారు. కార్మికులకు సంబంధిత వేతనములు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి రాజలింగు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో శంకర్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

## -- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,డిజీపి శివధర్ రెడ్డి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 9 విజన్ ఆంధ్ర హెల్మెట్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు డిజీపి శివధర్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా పోలీసు అధికారులతో అర్రైవ్ అలైవ్ కార్యక్రమంపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు , జిల్లా ఎస్పీలతో కలిసి "అర్రైవ్ అలైవ్ కార్యక్రమం" అమలు మరియు సిద్ధతలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యచరణలో "అర్రైవ్ అలైవ్ కార్యక్రమం"ను 13.04.2026 నుండి 18.04.2026 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెంపు, ట్రాఫిక్ నియమాల




పాటింపు, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా సమగ్ర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేయబడినవి.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లాలో "అర్రైవ్ అలైవ్ కార్యక్రమం"ను విజయవంతంగా అమలు చేయడానికి తగిన చర్యలు చేపడతామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ మార్గదర్శకాల ప్రకారం "అర్రైవ్ అలైవ్ కార్యక్రమం"ను తమ తమ పరిధిలో సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు వివరించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అలాగే "అర్రైవ్ అలైవ్ కార్యక్రమం"ను విజయవంతంగా అమలు చేసి జిల్లాలో జరిగే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా ప్రతి అధికారి కృషి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశం నందు అదనపు ఎస్పి చీదీ రత్నం, ఇూ్రా వెంకటేశ్వర్లు, ఐజ=దీ ఇూ్రా రమణా రెడ్డి, వర్టికల్ ఇూ్రా బాలాజీ, ఐజ=దీ ఇన్స్పెక్టర్ నర్సింలు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఫలితాల్లో మోడల్ గా నిలవాలి విద్యార్థులు మంచి ప్రతిభ చూపాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్09..ముల్కనూర్ మోడల్ స్కూల్ ఫలితాల్లో సరికొత్త చరిత్ర సృష్టించాలనీ, ఇందుకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ను కలెక్టర్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పర్యవేక్షించారు. పాఠశాల విస్తీర్ణం ఎంత.. విద్యార్థులు ఎంతమంది చదువుతున్నారు.. విద్యాభ్యాసం ఎలా ఉంది తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూరు గ్రామంలోని మోడల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుతున్నారు.. వసతులు ఎలా ఉన్నాయి.. పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్ పరిసరాలు, భవన సముదాయాన్ని పరిశీలించారు. ఏమైనా పెండింగ్ వర్క్స్ ఉంటే వెంటనే కంప్లీట్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓకే మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఎంపీడీవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కలెక్టర్లు పరిష్కారం చూపాలి

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 9 విజన్ ఆంధ్ర : 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్. పి ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై తగిన చర్యలను చేపడుతున్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉందని ఆయన తెలిపారు. వాహనాల సంఖ్య పెరగడం, అతి వేగంతో డ్రైవింగ్ చేయడమే ఈ ప్రమాదాలకు కారణమని ఆయన పేర్కొన్నారు.దీనిపై జిల్లా కలెక్టర్లు రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పరిష్కారాలను కనుగోనాలని ఆయన ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలను తక్షణమే నిర్వహించి, వారాంతర "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. దీనిలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు.ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి వివిధ కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజల



ప్రాణాలను రక్షించడానికి, రాష్ట్రవ్యాప్తంగా సురక్షిత రహదారులను ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని సిఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సాధారణ కార్యక్రమం కాదని, ఇది పలు శాఖల సమన్వయంతో కూడిన సమగ్ర చర్య అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా పాదచారులు , ద్విచక్ర వాహనదారులే బాధితులవుతున్నారని, దీనిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. గత మూడు నెలల్లో రోడ్డు భద్రత చర్యల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు కూడా తెలిపారు.కార్యక్రమ షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి:

ఏప్రిల్ 13: గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు.

ఏప్రిల్ 14: అంబేద్కర్ జయంతి సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద రోడ్డు భద్రత ప్రమాణం చేయించడం.

ఏప్రిల్ 15: "చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే" ▪ నాలుగేళ్లకు పైబడిన పిల్లలకు సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు.

ఏప్రిల్ 16: ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు హెల్మెట్ , సీట్ బెల్ట్ వినియోగాన్ని ప్రోత్సహించడం, అలాగే సోషల్ మీడియాలో అవగాహన సందేశాలు, ఫోటోలు పంచుకోవడం.

ఏప్రిల్ 17: ప్రమాదాల అనంతరం తక్షణ సహాయం మెరుగుపరచడానికి "గోల్డెన్ అవర్" అత్యవసర స్పందన శిక్షణ కార్యక్రమాలు.

ఏప్రిల్ 18: ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్ కార్యక్రమాలు ▪ ప్రవర్తనా మార్పు, ట్రాఫిక్ నియమాల పాటించడంపై దృష్టి.

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,ఎస్. పి.డి.జానకి లు పాల్గొన్నారులి వి.సి.అనంతరం

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ' అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం నిర్వహణ పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించుకొని ' అరైవ్ ఆలివ్ ' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియా, జడ్. పి . సి.ఈ.ఓ, వెంకట్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డా. కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా రవాణా అధికారి రఘు, డి.ఆర్.డి.ఓ నరసింహులు, ఆర్ & బి, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళలో కాసర్ మిల్లులు నడిపిస్తున్న యజమానులు. నో పర్మిషన్స్. నో రూల్స్.

## పట్టుకోరా షికావత్ అంటూ సవాల్ అధికారులకు





పాల్వంచ ప్రతినిధి ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం తోగూడెం గ్రామ శివారులో అక్రమ తవ్వకాలతో గ్రానైట్ను బయటికి తీసి సొమ్ము చేసుకుంటున్న యజమానులు నో పర్మిషన్ నో సర్టిఫికెట్స్ అంతా మా ఇష్టం మమ్మల్ని ఎవడ్రా ఆపేది అంటూ సవాల్ విసిరి ఇష్ట రాజ్యాంగా తవ్వకాలు జరుపుతున్నారు, ఎన్ని జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, మీరు ఎవరికి చెప్తారు చెప్పుకోండి అధికారులు మొత్తం మా కను సైగల్లో నడుస్తున్నారంటూ బహిరంగనే చెప్పడం ఎన్నో అనుమానాలకు తావు తీస్తున్నాయి, పట్టుకోరా సుఖావత్ అన్న రీతిలో అధికారులకు సవాలు విస్తృతు అక్రమ కంకర రవాణాకు శ్రీకారం చుడుతున్నారు, తో గూడెం గ్రామ శివారులో అడవికి ఆనుకొని పెద్ద ఎత్తున తవ్వకాలు చేపడుతూ ఉన్న మైనింగ్ అధికారులు మౌనం వహించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, అంతేకాకుండా అక్కడ ప్రాణ నష్టం జరిగే అవకాశం కూడా ఉన్నదని మూగజీవాలు నీళ్ల కోసం వచ్చే అవకాశం ఉన్నందున ఆదమరిస్తే మూగజీవాలు ప్రాణాలకు కోల్పోయే పరిస్థితి కూడా ఏర్పడుతుంది, అంతా తెలిసి కూడా అడవి శాఖ అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు, వీటికి ఏ విధంగా పరిమిషన్ ఇచ్చారు, ఇవన్నీ తెలిసి కూడా అధికారులు మౌనం వహించడం అంటే వీరికి భారీ ఎత్తున ముడుపులు ముట్టినట్టేనా అని మండల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అక్రమంగా నడుపుతున్నటువంటి క్రాసర్ మిల్లులను సీజ్ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మార్కెట్ యార్డులో పసుపు రైతులకు తప్పని గోస

## ఆగని దళారుల ఆగడాలు. రైతులను ఆదుకోవాలని ఎంపీ అరవింద్ కు విన్నపం.

నిజామాబాద్ ఏప్రిల్09:( విజన్ ఆంధ్ర)మార్కెట్ యార్డులో పసుపు రైతులు గోసపడుతున్నారు. గత వారం రోజులుగా ఈ నామ్ ఆన్ లైన్ పద్ధతి బంద్ చేసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు.నిజామాబాద్ మార్కెట్ యార్డ్ లో పసుపు రైతు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందికేంద్ర ప్రభుత్వశీ పసుపు బోర్డు కార్యాలయం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన నిజామాబాద్ మార్కెట్ యార్డ్ లోనే పసుపు రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది.మార్కెట్లో పసుపుకు ధర ఉండడంతో సంతోష పడాల లేక దళారుల మోసాలకు ఆందోళన చెందాల అనే దయనీయ పరిస్థితి రైతులు ఎదుర్కొంటున్నారు.గడిచిన వారం రోజుల నుండి ఈ నామ్ ఆన్లైన్ పద్ధతిని బంద్ చేసి పాత పద్ధతీ లో బీట్ చేస్తున్నారు.దళారులు సిండికేట్ గా ఏర్పడి ధర బోర్డ్ సూచిక పెట్టకుండా రైతులను మోసం చేస్తున్నారు.ఈ నామ్ ఉంటే దేశంలో ఉన్న అన్ని ప్రాంతాల వ్యాపారులు బిడ్డింగ్ లో



పాల్గొని రైతుకు ధర వస్తదని పసుపు బోర్డు ఏర్పాటు చేసాం అని గొప్పలు చెప్పుకునే స్థానిక పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఎం చేస్తున్నారని ప్రశ్నించారు.ధర పెరిగితే మేమే చేసాం అని గొప్పలు చెప్పుకునే ఎంపి మీరు ఏర్పాటుచేయించిన పసుపు బోర్డ్ పనితనం మీరు మార్కెట్ యార్డ్ కు వస్తే తెలుస్తుందన్నారు.స్థానికంగా ఉండి మన మార్కెట్ యార్డ్ లో ఏం జరుగుతుందో తెలుసుకోలేని మీరు రైతులని ఎలా ఆదుకుంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# బల్మూర్ లో స్త్రీ శిశు సంక్షేమ (ఐసిడిఎస్) కార్యాలయాన్ని ప్రారంభించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



అచ్చంపేట ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన స్త్రీ శిశు సంక్షేమ సేవా అభివృద్ధి కార్యాలయాన్ని గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుత్వం సరఫరా చేసిన మొబైల్ ఫోన్లను డ్రెస్ కోడ్లను అంగన్వాడి టీచర్లకు ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు బాలింతలు గర్భవతులకు తప్పనిసరిగా అందజేయాలని ఎమ్మెల్యే అంగన్వాడి టీచర్లకు సూచించారు అంగన్వాడి కేంద్రాలలో పనిచేసే టీచర్లు తమ విధులను కర్తవ్యం గా నిర్వహించాలని అన్నారు గతంలో తమ ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేసిన మాడల్ ఇందిరమ్మ భవనం శిశు సంక్షేమ కార్యాలానికి వాడుకోవడం తన సంతోషం మరో ఆరు నెలల్లో మీటింగ్ హాల్ టాయిలెట్స్ నిర్మాణం చేయనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు బల్మూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో స్కూల్ బిల్డింగులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి ఎంపీడీవో రాఘవులు డిప్యూటీ ఎమ్మార్వో కేశవులు స్థానిక సర్పంచ్ శిరీష మండల పార్టీ అధ్యక్షులు రాంప్రసాద్ గౌడ్ జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి ఖదీర్ నాయకులు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎర్రగుంట లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామోత్సవం

## - సంఘ విద్రోహశక్తులను ప్రాలదోలండి సిఐ వెంకటేశ్వరరావు

పినపాక, ఏప్రిల్09(విజన్ఆంధ్ర): మండలంలోని ఉప్పాక గ్రామ పంచాయతీ ఎర్రగుంట లో ఏడుళ్ల బయ్యారం పోలీస్ ఆధ్వర్యంలో గ్రామోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న ఏడుళ్ల బయ్యారం సి ఐ వి. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులకి ఎలాంటి మద్దతు ఇవ్వకూడదు అని, సన్మార్గం లో నడుస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారి కి ఎలాంటి సహాయ సహకారాలు చేయకూడదు అని చెప్పారు, స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, విద్య మాత్రమే ఎంత పేద వారినైనా ఉన్నత స్థానాలకి చేర్చు తుందని, పిల్లలని విద్య కి దూరం చేయొద్దని చెప్పారు, ఈ సందర్భంగా స్థానికంగా ఉంటూ ఒడిదుడుకులను అదిగమించి బాగా చదువుకుంటున్న కొంత మందిని (గుత్తి కోయ కమ్యూనిటీ నుండి )గుర్తించి వారిని ఆదర్శనంగా తీసుకోవాలని ఉన్నారు.అక్కడ పిల్లలకి



చదువు చెబుతున్న శాంతి టీచర్ ని ప్రత్యేకంగా అభినందించారు. సన్మాన కార్యక్రమం నిర్వహించారు.పిల్లలకి కావాల్సిన పలకలు, నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ స్టేషనరీ సామానులు ఇచ్చి, పోలీస్ వ్యవస్థ వారికి మద్దతుగా ఉ ందని తెలపడం జరిగింది..ఈ కార్యక్రమం లో ఏడుళ్ల బయ్యారం ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



షాబాద్, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర)షాబాద్ లో దండు వెంకటేశం గుప్తా జ్ఞాపకార్థం చలివేంద్రం ఆయన కుమారుడు దండు రాహుల్ గుప్తా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి కాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం కోసం ఈ కార్యక్రమం చేపట్టిన షాబాద్ ఉప సర్పంచ్ దండు రాహుల్ గుప్తా ను అభిందించారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, ఇతర సర్పంచులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుపాశాలుగా మారిన రహదారులు

## ఏజెన్సీ ప్రయాణం.. ప్రాణసంకటం!

ాచర్ల, ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర):అభివృద్ధి అంటే కేవలం నగరాలకేనా? ఏజెన్సీ ప్రాంతాలకు ఆ భాగ్యం లేదా? అన్నట్లుగా తయారైంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ప్రధాన రహదారుల పరిస్థితి. వేల వాహనాల రాకపోకలతో ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రధాన రహదారి ప్రస్తుతం అధ్వానంగా మారి, ప్రయాణికుల పాలిట శాపంగా పరిణమించిందిగుంతలమయం ప్రమాదాల నిలయయిదారిపొడుగున పెద్ద పెద్ద గుంతలు వెలిసి, ఎటు చూసినా ప్రమాదాలు పొంచి ఉ న్నాయి. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడటం, భారీ వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోయి ట్రాఫిక్ నిలిచిపోవడం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. రాత్రి వేళల్లో ప్రయాణం అంటేనే వాహనదారులు వణికిపోతున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ానిమ్మకు నీరెత్తినట్లు అధికారులురహదారి ఇంతలా ధ్వంసమై, నిత్యం చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత శాఖాధికారులు మాత్రం కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యం వల్లే మా ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి అని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతోనే అధికారులు పక్షపాత ధోరణి



ప్రదర్శిస్తున్నారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ాఅభివృద్ధికి ఆమడ దూరంఏజెన్సీలోని పల్లె ప్రాంతాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అద్భుతమైన రహదారి మార్గాలు ఏర్పడ్డాయి, కానీ చర్ల ప్రధాన రహదారి విషయం లో మాత్రం సంబంధిత అధికారులు నిర్లక్ష్య వహిస్తున్నారు,ాప్రభుత్వాలు మారుతున్నా, ఏళ్లు గడుస్తున్నా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి మాత్రం అడుగు ముందుకు పడటం లేదు. అధ్వానమైన రోడ్లే ఇందుకు సజీవ సాక్ష్యం. ఇప్పటికైనా జిల్లా ఉ న్నతాధికారులు స్పందించి, తక్షణమే ఈ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టి, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని చర్ల ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు

# కౌకుంట్లలో బెల్ట్ షాపుల నిర్మూలనకు ఏకగ్రీవ తీర్మానం



చేవెళ్ల,ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర): గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టి ప్రజల జీవనోపాధిని కాపాడటం మా బాధ్యత అని కౌకుంట్ల గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి తెలిపారు. చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో గురువారం మహిళా, యువజన సంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్, గ్రామ కార్యదర్శి సునీత సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్ట్ షాపుల నిర్మూలనకు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు. గ్రామంలో విచ్చలవిడిగా మద్యం లభ్యత కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, కొంతమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయని మల్లారెడ్డి పేర్కొన్నారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కఠిన చర్యలు అవసరమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి విక్రయించిన వారికి రూ.లక్ష జరిమానా, కొనుగోలు చేసిన వారికి రూ.50 వేల దండన విధించనున్నట్లు తెలిపారు. సమాచారం అందించిన వారికి రూ.10 వేలు ప్రోత్సాహకంగా అందజేస్తామని చెప్పారు. ఈ నిర్ణయానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే కార్పొరేట్ సంస్థలు రావడం శుభప్రదం



సూర్యాపేట ఏప్రిల్ 09:(విజన్ ఆంధ్ర)కార్పొరేట్ సంస్థలు ప్రజల ముంగిటకే రావడం అభినంద నియమని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ పద్మావతి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సౌత్ ఇండియా పెయింట్స్ షో రూమ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆమె మాట్లాడుతూ పోటీ ప్రపంచములో కార్పొరేట్ సంస్థలు మారు మూల ప్రాంతాలలో ఏర్పాటుచేసి ప్రజలకు చేరువ అవుతున్నాయని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా గృహ నిర్మాణములను ఆకర్ష నియమైన రీతిలో నిర్మి0చుటకు సౌత్ ఇండియా కంపెనీ వివిధ కలర్స్ అందుబాటులోకి తీసుక రావడం శుభప్రదం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు నాగుల వాసు, కొండపల్లి దిలీప్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ,కమదాన ఫిరోజ్ కుమార్ ,మంజుల,వర్ష, నకుల్ , డాక్టర్లు ఎన్ కార్తీక్ రావు, వినీషా,నాయకులు లక్షాది, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## "సవాళ్లను ఎదురుకోవడమే మానసిక ఆరోగ్యం"

### ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్



మహాదేవపూర్ ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ లో కెమిస్ట్రీ అధ్యాపకులు వేముల రమేష్ ఆధ్వర్యంలో "మానసిక ఆరోగ్యం సవాళ్లు" అనే అంశంపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు ప్రతి మనిషి జీవితం ఎన్నో సవాళ్లు, సమస్యలతో నిండివుంటుందని, జీవితం పూలపాన్పు కాదని తెలివి తేటలు, సామర్థ్యంతో ముందుకు సాగాలని, ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొని మానసిక ప్రశాంతతను కాపాడుకోవాలని సూచించారు. అలాగే శారీరక వ్యాయామం, న్యాయబద్ధమైన జీవనం, సామాజిక స్పృహ, ఇతరులతో పోల్చుకోవడం తగ్గించుకోవాలని, పగ,ప్రతీకారం, ద్వేషం వంటి భావాలకు దూరంగా ఉండటం అవసరమని పేర్కొన్నారు. మంచి సామాజిక సంబంధాలు, సరైన నిద్ర, విశ్రాంతి, జీవన నాణ్యత, కృతజ్ఞత భావం మరియు సమతుల్య జీవనశైలి అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మానసిక ఆరోగ్యానికి ప్రతి ఒక్కరు యోగ చేయాలని శారీరక ఆరోగ్యానికి ఎక్సర్సైజ్ అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## పేదల పెన్నిధి అంబేద్కర్‌యువత చదివే లక్ష్యంగా ముందుకు సాగాలి

### ఎమ్మెల్యే సత్యనారాయణ



విజన్ ఆంధ్ర ( శంకరపట్నం ఏప్రిల్ 9)పేదల పెన్నిధి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయనను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, చింతగుంట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచ దేశాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగి ఉన్నత చదువులే లక్ష్యంగా చదివి ,ఉద్యోగాలు సాధించి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్క చంద్రశేఖర్ రెడ్డి, తాసిల్దార్ కే సురేఖ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, బీహార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చింతగుట్టవాసి ఆడపు ఆంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ, మండల, జిల్లా ,రాష్ట్ర జాతీయ నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రజా సంఘాల నాయకులు సామాజికవేత్తలు, అంబేద్కర్ వాదులు, గ్రామ ప్రజలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో 'అరైవ్ అలైవ్'ను విజయవంతం చేయాలి

### స్థానిక ప్రజాప్రతినిధులు సహా అందరినీ భాగస్వాములు చేయాలి అధికారులతో సమీక్షలో కలెక్టర్, సీ.పీ




నిజామాబాద్, ఏప్రిల్ 09 :( విజన్ ఆంధ్ర) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు కొనసాగనున్న అరైవ్ ' అలైవ్ కార్యక్రమాలను జిల్లాలో విస్తృత స్థాయిలో నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయిచైతన్య సూచించారు. ఈ కార్యక్రమం అమలు తీరు గురించి రాష్ట్ర సచివాలయం నుండి గురువారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , డీజీపీ శివధర్ రెడ్డిలు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పీలు, సీ.పీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. దేశ వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రంలోనూ నానాటికీ రోడ్డు ప్రమాదాలు పెచ్చుమీరుతున్న నేపథ్యంలో వీటి నియంత్రణ కోసం ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా, ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించేలా చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించారు. ఈ సందర్భంగా వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీ.పీ సాయి చైతన్య ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచ్ లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు సహా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని అన్నారు. 13వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. అదేవిధంగా రిటైర్డ్ టీచర్లు, డాక్టర్లు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కూడిన రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, ఈ కమిటీలో కనీసం ముగ్గురు మహిళలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని అన్నారు. ఎక్కడైనా రోడ్ల పక్కన పాడుబడిన బావులు ఉంటే పూడ్చివేయించాలని, ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. 15వ తేదీన చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డేగా జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. 16 తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారు ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. అలాగే, వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స ఎలా చేయాలి, క్షతగాత్రులను సత్వరమే సమీప ఆసుపత్రికి తరలించడం, రహ్ వీర్ కింద ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం గురించి 17వ తేదీన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. ప్రమాదాల నివారణకు కృషి చేసిన వారిని గుర్తించి సన్మానించాలని సూచించారు. 18వ తేదీన ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తిస్తూ, వారికి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 16న మండల స్థాయిలో నిర్వహించే ప్రజా పాలన ' ప్రగతి ప్రణాళిక సభల్లోనూ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రధాన కూడళ్ళలో మానవహారాలు జరపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గో ఆరాధన ఉద్యమానికి ప్రతి ఒక్కరి మద్దతు అవసరం

### ఈ నెల 27న తహసీల్దార్ కార్యాలయాల్లో వినతుల అందజేత అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..



నిజామాబాద్ ఏప్రిల్ 09:( విజన్ ఆంధ్ర)జాతీయస్థాయిలో చేపట్టిన గో ఆరాధన ఉద్యమానికి ప్రతి ఒక్క హిందువు మద్దతు ఎంతో అవసరమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. అఖిల భారత గో సమ్మాన్ అభియాన్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి రాజ్యాంగానుసారంగా అహింసా మార్గంలో గో సంరక్షణ కొరకు ఆరాధన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రధానంగా దేశంలో సంపూర్ణ గోహత్య నివారణ చేయడం, గోవును దేశమాతగా ఆరాధ్యనీయ దేశదేవతగా గుర్తించాలన్నారు. అలాగే గో పరిరక్షణ చట్టం, బోర్డును తీసుకురావాలని అన్నారు. వీటిని సాధించేందుకు ఈ నెల 27న జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గో సమ్మాన్ అభియాన్ ప్రతినిధులు అనిల్ గోపాల్, కుషాల్ దాస్, భూపాల్ సింగ్, వీహెచ్ పీ గో రక్ష విభాగం తెలంగాణ ప్రాంత కృషి ప్రముఖ్ ధాత్రిక రమేష్, ఇందూరు గో సేవా సమితి అధ్యక్షుడు వీరమల్లి రమేష్, లక్ష్మీ కాంతం, యాదగిరి, రజినీకాంత్, వెంకటరమణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ అండర్ ప్లస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఇసుక లారీ... వ్యక్తి అక్కడికక్కడే మృతి మరో వ్యక్తికి తీవ్ర గాయాలు.... కొత్తగట్టు గ్రామంలో విషాదం....



విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 9) మొలంగూర్ గ్రామంలోని జాతీయ రహదారి అండర్ పాస్ వద్ద గురువారం సాయంత్రము ఓ ఇసుక లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెంది మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుందని గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకర పట్నం మండలం, కొత్తగట్టు గ్రామానికి చెందిన కొత్తగట్టు గుట్టపై గల శ్రీ మత్స్య గిరింద్ స్వామి చైర్మన్ కోరం రాజిరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు మీస రవీందర్, రవీందర్ భార్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తును మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో సమర్పించి తిరుగు ప్రయాణంలో, ఎమ్మెల్యే సత్యనారాయణ చింతగుట్ట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చైర్మన్ కోరం రాజిరెడ్డి తో మీస రవీందర్ పాల్గొని తిరిగి స్వగ్రామం కొత్తగట్టుకు వస్తుండగా మార్గమధ్యంలోని ములంగురు జాతీయ రహదారి అండర్ పాస్ వద్ద వీరవంక మండలం ఇసుక కోసం వెళ్తున్న ఇసుక లారీ అతి వేగంగా ఢీకొట్టడంతో రవీందర్ ద్విచక్ర వాహనంపై నుండి తారు రోడ్డు ప పడగా లారీ టైర్ కింద రవీందర్ పడి అక్కడికక్కడే మృతి చెందాడని, వాహనము నడుపుతున్న కోరం రాజిరెడ్డికి తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మీస రవీందర్ గ్రామంలో అందరితో సోదర భావం కలిగి నోటిలో నాలుకల అందరితో సోదర భావం కలిగి ఉండడంతో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా గ్రామస్తులు సమాచారం తీసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తుల రోదనలతో కొత్తగట్టు గ్రామంలో విషాద ఛాయలు అలుముకన్నాయి.

## దేశభక్తి సంస్థలపై ఆరోపణలు చేస్తే సహించం: అత్తెల్లి అనంత్ రెడ్డి

### – ఖర్గే వ్యాఖ్యలపై భాజపా తీవ్ర ఆగ్రహం



చేవెళ్ల,ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర):దేశభక్తి సంస్థలపై ఆరోపణలు చేస్తే సహించమని, జాతీయ భావజాలాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు ఎవరినుంచైనా వస్తే భాజపా చూస్తూ ఊరుకోదు అంటూ భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన స్పందించారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన సంస్థలపై ఆధారంలేని ఆరోపణలు చేయడం దురుద్దేశపూరిత చర్య అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశభక్తి సంస్థలపై ఆరోపణలు చేస్తే సహించం అని స్పష్టం చేస్తూ.. ఆర్ఎస్ఎస్ దేశభక్తి, సేవా తత్వంతో దశాబ్దాలుగా సమాజానికి సేవలందిస్తున్న సంస్థ అని తెలిపారు. అలాంటి సంస్థను రాజకీయ స్వార్థం కోసం లక్ష్యంగా చేసుకోవడం వెనుక కాంగ్రెస్ నాయకుల అసలు ఉద్దేశం స్పష్టమవుతోందని విమర్శించారు. ప్రజల మధ్య చీలికలు తెచ్చేలా, దేశ సమగ్రతను దెబ్బతీసేలా మాట్లాడడం బాధ్యతారహిత్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తోందని, ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతోందని అనంతరెడ్డి తెలిపారు. దేశ ప్రజలు వాస్తవాలను గ్రహించే స్థాయిలో ఉన్నారని, ఇలాంటి ఆరోపణలను తిప్పికొడతారని చెప్పారు. ఇకపై జాతీయ భావజాలాన్ని అవమానించే విధంగా ఎవరైనా మాట్లాడితే భాజపా తరఫున తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అగ్రపల్లి అశోక్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వడ్డే గణేశ్ పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌లపై అక్రమ నిర్మాణాల తొలగింపు దుండిగల్ సర్కిల్‌లో భారీ చర్యలు

### గండిమైసమ్మ చౌరస్తా నుంచి నర్సాపూర్ రోడ్ ఎగ్జిట్ నంబర్ 5 వరకు 33 అక్రమ నిర్మాణాల తొలగింపు నిరంతర చర్యలకు అధికారుల హెచ్చరిక

దుండిగల్, ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర); దుండిగల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు ప్రారంభించారు. గురువారం గండిమైసమ్మ చౌరస్తా నుండి నర్సాపూర్ రోడ్ ఎగ్జిట్ నంబర్ 5 వరకు రహదారి ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన సుమారు 33 అక్రమ నిర్మాణాలను అధికారులు తొలగించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం సహించబోదని అధికారులు స్పష్టం చేశారు. పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న ఆక్రమణలను కూడా ప్రతిరోజూ గుర్తించి తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ముఖేష్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ బందోబస్తు మధ్య శాంతియుతంగా ఈ తొలగింపు చర్యలు జరిగాయి. అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నగర అభివృద్ధి, పాదచారుల సౌలభ్యం కోసం ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## బాలికతో యువకుడి అసభ్య ప్రవర్తన ఫోక్సో కేసు నమోదు

మిర్యాలగూడ, ఏప్రిల్ 09,( విజన్ ఆంధ్ర):తల్లితో ఉన్నపరిచయాన్ని ఆసరా చేసుకుని ఆమె 9 ఏళ్ల కూతురిపై అసభ్యంగా ప్రవర్తించాడంటూ యువకుడి పై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మిర్యాలగూడ లో వెలుగు చూసింది. డి ఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. శ్రీశైలం ప్రాంతానికి చెందిన మహిళ ఒకరు మిర్యాలగూడ ప్రాంతానికి వచ్చి ఆసుపత్రి లో స్టాఫ్ నర్సు గా పని చేస్తూ పట్టణంలోని శాంతినగర్ లో నివాసం ఉంటుంది. అదే ప్రాంతానికి చెందిన నవీన్ అనే యువకుడు సదరు మహిళతో పరిచయం పెంచుకున్నాడు. ఆ పరిచయం తో కొద్ది రోజుల క్రితం మహిళ లేని సమయంలో వారి ఇంటికి వెళ్లి న యువకుడు ఆమె తొమ్మిది సంవత్సరాల వయసున్న కూతురు తో అసభ్యంగాప్రవర్తించాడు. బాలిక గట్టిగా కేకలు వేయడంతో అక్కడి నుండి పారిపోయాడు. విషయం తెలుసుకున్న సదరు మహిళ తన కూతురుకు జరిగిన అవమానంపై రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడి పై ఫోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులు పట్ల కుటుంబ సభ్యులకు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు

## కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

### – ఈ పథకం పేదల పాలిట వరం: రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసుధన్ రెడ్డి



షాబాద్,ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర)షాబాద్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కలిసి కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకాల చెక్కులను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి భారం తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంఆర్ఓ అన్వర్, ఎంపీడీఓ అపర్ణ సర్పంచులు గుండాల అశోక్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, స్వరూప మహేందర్ గౌడ్, పావని చెన్నయ్య, నర్సింలు, నవనీత స్వామి, శాంతమ్మ యాదయ్య, రాజు నాయక్, సందీప్ గౌడ్, చెన్నయ్య, మాణిక్యం నాయకులు రవీందర్ నాయక్, అశ్విని, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాహుల్, సంజీవరెడ్డి,కిషోర్, శ్రీనివాస్, మాధవరెడ్డి,శ్రీనివాస్ గౌడ్, రఫీక్, సూర్య, మహేష్ ,రమేష్ ,దయాకర్, జంగయ్య, రవీందర్, లబ్ధిదారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



మునగాల ఏప్రిల్09 (విజన్ ఆంధ్ర)పేదల ఆపద్బాంధవుడిగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదలకు వరంలా మారిందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం కోదాడ క్యాంపు కార్యాలయంలో మునగాల మండలానికి చెందిన మండల పరిధిలోని 64 మంది లబ్ధిదారులకు 19.23లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వైద్య ఖర్చులకు ఈ పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని చెప్పారు. లబ్ధిదారులు ప్రభుత్వంపై విశ్వాసంతో ముందుకు రావాలని, అవసరమైన వారికి మరింత సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెర్నేని కుసుమ, వైస్ చైర్మన్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





చింతకాని ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం నాడు చింతకాని మండల పరిధిలోని కోమట్లగూడెం ప్రొద్దుటూరు నేరడ గ్రామాలలో మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలను మాజీ జెడ్పిటిసి ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరపాటి తిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఒక్కొక్క క్వింటాల్ కి 2400 రూపాయలు మద్దతు ధరలు చెల్లిస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని కౌలు రైతులకు కూడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా పట్టాదారు పాస్ పుస్తకం అకౌంట్ జత చేసి పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులు మార్క్ ఫెడ్ ద్వారా అమ్మకాలు చేయాలని,దళారుల చేతుల్లో మోసపోవద్దని సూచించారు. అనంతరం రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,ముత్తయ్య కూరపాటి నరసింహారావు పునాటి సుజాత ఉన్న మల్లయ్య పునాటి పెద్ద కృష్ణ రావు తుడుం ప్రసాద్ పెంట్యాల రామారావు దూసరి గోపాలరావు రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన భాగంగా ప్రజలలో రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమాలు

## - జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ పెర్మల్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 9 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర ):ప్రజా పాలన ప్రతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు అలైవ్ అరైవ్ పేరుతో రహదారి భద్రత కార్యక్రమం నిర్వహించి ప్రజలలో రహదారి భద్రత పై అవగాహనకార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కె హేమావతి, సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ తెలిపారు. గురువారంరాష్ట్రసచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు డిజిపి శివధర్ రెడ్డి మరియు రవాణా, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి రహదారి ప్రమాదాలు తగ్గించేలా ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు గ్రామాలు, పట్టణాలు , విద్యాసంస్థలు, రోడ్డు సైడ్ గ్రామాలు, అధికంగా రహదారి ప్రమాదాలు జరిగే గ్రామాల వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అలాగే రహదారి ప్రమాదాలు జరిగినప్పుడ ్వాహనదారులను రక్షించేందుకు చేయవలసిన వైద్య సహాయం తదితర అంశాలపై చర్చించి ఆదేశాలు జారీ చేశారు. అలాగే 13వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో మరియు మున్సిపల్ వార్డులలో ప్రత్యేకంగా రహదారి భద్రత అవగాహన కొరకు ప్రత్యేక గ్రామసభలు మరియు




వార్డు సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. హేమావతి మాట్లాడుతూ .. ప్రభుత్వ ఆదేశాల మేరకు 13వ తేదీన రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో గల అన్ని గ్రామ పంచాయతీలలో మరియు మున్సిపల్ వార్డులలో ప్రత్యేక సభలు నిర్వహించి గ్రామపంచాయతీలో 8 నుండి 9 మంది సభ్యులతో కూడిన రహదారి భద్రత కమిటీని ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద వాహనదారులను హెచ్చరిస్తూ, అప్రమత్తం చేస్తూ సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తామని, వైద్య ఆరోగ్యశాఖ వారి ద్వారా బ్లాక్ స్పాట్లు అధికంగా గల ఆయా గ్రామాల రోడ్ సైడ్ ప్రజలకు వివిధ షాపుల వారికి సిపిఆర్ నిర్వహించడం మరియు ఫస్ట్ ఎయిడ్ నిర్వహించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, పాఠశాల విద్యార్థులకు అవగాహన కలిగేలా వివిధ కాంపిటీషన్లను నిర్వహిస్తామని, బహుమతులను అందజేస్తామని తెలిపారు. 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయా కార్యక్రమాలలో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయిస్తామని తెలిపారు. అదేవిధంగా 13 నుంచి 18 వ తారీకువరకునిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అవగాహన కల్పిస్తామని, స్కూల్జోన్లలోవాహనదారుల రూల్స్ ను ఖచ్చితంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ 500 మంది బస్ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహిస్తామని, స్కూల్ బస్సులు ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను తీసుకువెళ్లకుండా కఠినంగా చర్యలు తీసుకుంటామని, ప్రధాన రహదారులపై జంక్షన్లు మరియు ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో రాత్రి సమయంలో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ దశరథ్, డిపిఓ రవీందర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంవిఐ శంకర్ నారాయణ, ఆర్ అండ్ బి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫైళ్లను అధికారులు వెంటనే పరిష్కరించాలి

## - రెవెన్యూ అదనపు కలెక్టర్, జె.ఎల్.బి హరి ప్రియ.

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర ): రెవెన్యూ, భూభారతి, ఇసుక పంపిణీ, SIR ఎలెక్టోరల్ ఓటరు మ్యాపింగ్, తడి భూముల గుర్తింపు, తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల తహసీల్దార్లు, సర్వేయర్లతో రెవెన్యూ అదనపు కలెక్టర్, జె.ఎల్.బి హరి ప్రియ, గురువారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూభారతి పెండింగ్ ఫైళ ్లను, పెండింగ్ లో ఉన్న భూ సర్వే దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని తహశీల్దార్లకు ఆదేశించారు. 60 రోజులకు పైగా పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, తిరస్కరించబడ్డ అభ్యర్థనలకు సంబంధించిన గల కారణాలను స్పష్టంగా నివేదికలో పేర్కొనాలని సూచించారు. సాధబైనామ, ఇతర భూ సంబంధిత లావాదేవీల నివేదికలను సిద్ధం చేసే ముందు తప్పనిసరిగా ఇరు పార్టీల వారికి నోటీసులు జారీచేయాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి తప్పులు లేకుండా నివేదికలను పంపాలని అన్నారు. రాజాపూర్, నవాబ్పేట్, మూసాపేట్, మొహమ్మదాబాద్, మహబూబ్నగర్ అర్బన్, జడ్చర్ల, గండీడ్, అడ్డాకల్, బాలానగర్, కౌకుంట్ల, కోయిలకొండ మండల తహసీల్దార్ల పరిధిలో అధిక భూభారతి పెండింగ్ కేసులు ఉన్నాయని వాటిని వేగవంతంగా పరిష్కరించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న భూ సర్వే కేసుల విషయంలో కూడా తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఇప్పటికే 120 మంది శిక్షితులైన లైసెన్స్ పొందిన సర్వేయర్లును అన్ని మండలాలకు కేటాయించడం జరిగిందని, తహశీల్దార్లు వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పెండింగ్ భూ సర్వే కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలానగర్, జడ్చర్ల, చిన్న చింత కుంట, దేవరకద్ర మండలాల్లో భూ సర్వే పెండింగ్ కేసులు ఎక్కువగా ఉన్నందున వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే



ఇసుక పంపిణీ ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే జరుగుతున్నందున, తహశీల్దార్లు కచ్చితంగా దానిని అమలు చేయాలని, ఎట్టి పరిస్థితులలో ఆఫ్ లైన్ ఇసుక అనుమతులు ఇవ్వవద్దని ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు తహసీల్దార్లు, మైనింగ్, పోలీసు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రతి వారం వారు చేసిన తనిఖీలు, స్వాధీనం చేసుకున్న ఇసుక, విధించిన జరిమానాలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అక్రమ ఇసుక కార్యకలాపాలపై వచ్చే ప్రతికూల మీడియా వార్తలకు వెంటనే స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో సాగుతున్న SIR ఎలక్టోరల్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని అన్నారు. అన్ని మండలాలలో ఓటర్ల మ్యాపింగ్ ను 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి శిక్షణ ఇవ్వాలని, వారిని బూత్ స్థాయి అధికారల(BLO)తో సమన్వయం కల్పించాలని అన్నారు. ప్రతిరోజూ BLO లతో, BLO సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించి SIR ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల గురించి మాట్లాడుతూ, జడ్చర్ల, మిడ్జిల్, హన్వాడ మండలాల్లో 7 ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు పెండింగో ఉన్నాయని వాటిని సంబంధిత తహశీల్దార్లు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పశ్చిమాసియాలో యుద్ధం మూలంగా ఎల్. పి . జి వంట గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం పైప్లైన్ ద్వారా PNG గ్యాస్ సరఫరా చేయానున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. ఏప్రిల్ 10 నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను (PPCs) ఏర్పాటు చేయనున్నట్టు రెవెన్యూ అదనపు కలెక్టర్ తెలిపారు. తహశీల్దార్లు ప్యాక్స్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖలతో సమన్వయం చేసుకొని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గన్నీ సంచులు వంటి అవసరమైన సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని ఆదేశించారు.

**- తడి భూముల గుర్తింపు పై సమీక్ష**

అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ నీటిపారుదల, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో తడి భూముల గుర్తింపు పై కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చెరువులు, నీటి వనరులపై సంయుక్త సర్వేలు నిర్వహించి, ఫుల్ ట్యాంక్ లెవల్ (FTL) పరిమితులను నిర్ధారించి, జోనల్ ప్రభావిత ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. చెరువులకు సంబంధించిన పూర్తి వివరాలతో నివేదికలు, గ్రామపంచాయతీ తీర్మానాలు అవసరమని తెలిపారు. ప్రతి మండలంలో కనీసం రెండు నీటి వనరుల వివరాలను ఈ నెల 25వ తేదీ లోపు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశాల్లో డి.ఆర్.ఓ రామ్ రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, డి.యం రవి నాయక్, జిల్లా సర్వే భూ రికార్డుల ఎ.డి అశోక్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి వెంకటయ్య, మహమ్మదాబాద్ అటవీ రేంజ్ అధికారి అబ్దుల్ హై, అటవీ శాఖ అధికారులు, మండల తహసీల్దార్లు, సర్వేయర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలి

## - ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్



చింతకాని,ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : మొక్కజొన్న రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ చింతకాని బీఆర్ఎస్ మండల నాయకత్వం ఆధ్వర్యంలో చింతకాని తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన ప్రతి గింజను ప్రభుత్వ తప్పనిసరిగా కొనుగోలు చేయాలని,మొక్కజొన్నకు కనీసం క్వింటాకు 2600 మద్దతు ధర ప్రకటించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, మధ్యవర్తుల చేతుల్లో మోసపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల దగ్గర నుంచే పంటను కొనుగోలు చేయాలని కోరారు. ఎకరానికి 26 క్వింటాళ్ల పరిమితి నిబంధనలను ఎత్తివేసి, 40 క్వింటాళ్లకు పైగా పండించిన పంటను కూడా పూర్తిగా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, మొక్కజొన్న కొనుగోలు కేంద్ర సదుపాయాలు కల్పించి, గ్రామాల్లోనే కొనుగోలు ప్రక్రియను వేగంగా ప్రారంభించాలని నాయకులు కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, వెంటనే స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు.

# నేడు హోమియోపతి ఆయుష్ వేడుకలు

## - డాక్టర్ చంద్రశేఖర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 9 విజన్ ఆంధ్ర : జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో హోమియోపతి, ఆయుష్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆయుష్ శాఖ నిర్వహిస్తున్న హోమియోపతి అండ్ ఆయుష్ డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఈ కార్యక్రమం నిర్వహింస్తున్నట్టు ఆయుష్ మెగా మెడికల్ క్యాంపు ఇన్చార్జి డా. వీ. Chandradsekhrar, తెలిపారు. ఏప్రిల్ 10న మహబూబ్నగర్ జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రేడియాలజీ హబ్ ఆవరణంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 07:00 గంటలకు యోగా ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఉదయం 9 గంటల నుంచి మెగా ఆయుష్ మెడికల్ క్యాంప్ ప్రారంభమవుతుంది. తెలంగాణ రైజింగ్ - క్యూర్, ఫ్యూర్, రేర్ అనే నినాదంతో నేషనల్ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య సలహాలు అందించనున్నా రు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొ ని ఆరోగ్య ప్రయోజనాలను పొందాలని ఆయుష్ శాఖ అధికారులు కోరడం జరిగింది.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విడాకులు బాలరాజు



మిడ్జిల్ 9 విజన్ ఆంధ్ర : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పడాకుల బాలారాజు అన్నారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలో సంసద్ ఖేల్ మహోత్సవ్ లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు హాజరైయ్యారు .ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువకులు చెడు వ్యసనాల బారిన పడకుండా, ఏలాంటి రుగ్మతలకు లోను కాకుండా మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వంతో మనిషి ఆరోగ్యకరంగా ఉండటంలో క్రీడలు ముఖ్య పాత్రను పోషిస్తాయి. కాబట్టి యువత చదువుతో పాటు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలంటే, క్రీడలు తప్పనిసరి అని అన్నారు. ఇలాంటి మహత్తరమైన కార్యక్రమాన్ని చేపడుతున్న మనల్ని ప్రేరేపిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, పార్లమెంట్ సభ్యురాలు డి కె అరుణమ్మ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, మిడ్జిల్ మండలంలో క్రీడాకారులు రాష్ట్ర స్థాయి , అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సంసద్ ఖేల్ కోఆర్డినేటర్లు రాజేశ్వర్, పల్లె తిరుపతి, మండల సంసద్ ఖేల్ ఇన్చార్జి నరేష్ నాయక్, స్థానిక ఎంపీడీవో గీతాంజలి ,ఎంపీఓ రాజశేఖర్ ,హెడ్ కానిస్టేబుల్ శివారెడ్డి ,మండల మాజీ అధ్యక్షులు నరేందర్, మండల ప్రధాన కార్యదర్శిలు వాసుదేవ్,శేఖర్, ఆర్గనైజర్స్ ప్రశాంత్, రాంబాబు, శివ శివ, సంతోష్ నాయక్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

మధిర , ఏప్రిల్ -9( విజన్ ఆంధ్ర ) : డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క గురువారం ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో రూ. 36 కోట్ల 50 లక్షల వ్యయంతో 4200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే కట్టలేరు ఆనకట్ట, కాలువల ఆధునీకరణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని, కట్టలేరు ప్రాజెక్టు కాల క్రమేణా కాలువలు దెబ్బతినడం వల్ల రైతులకు నీరు సక్రమంగా చేరడం లేదని, చివరి రైతు వరకు నీరు అందించేందుకు ఆధునీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. కట్టలేరు, వైరా నది, మున్నేరు మూడు నదుల నీటి ప్రవాహాలు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించలేకపోయామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పైనే దృష్టి పెట్టి ఈ ప్రాంత సమస్యలను పట్టించు కోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కట్టలేరు కాలువల లైనింగ్ పనులకు 36.50 కోట్లు మంజూరు చేసి చివరి రైతు వరకు నీరు చేరేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎర్రుపాలెం ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు (చీఖా) క్రింద కూడా సాగు ఉన్నప్పటికీ జోన్-3లో నీరు సరిగ్గా అందడం లేదని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదించినా గత ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేసిందన్నారు. సీతారామ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల ప్రాంతం నష్టపోయిందని తెలిపారు. జవహర్ లింక్ కాలువతో గోదావరి నీటిని ఎన్ఎస్పీతో



అనుసంధానం చేసామని చెప్పారు. నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కాలువల ఆధునీకరణను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. వ్యవసాయ అభివృద్ధితో పాటు పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు డైట్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. ఎర్రుపాలెంను మోడల్ మండలంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాబోయే జూన్ 2 నుంచి రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ భీమా అమలు చేస్తామని, ఫైన్ రైస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. టెక్నికల్ విద్యను అభివృద్ధి చేయడంతో పాటు ఏటిసి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ఫాస్ట్, పాలు, జావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

# ప్రపంచం గర్వించే ఆవిష్కర్తలుగా ఎదగాలి

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 9 విజన్ ఆంధ్ర మండలంలోని దేశ్ముఖి గ్రామంలో ఉన్న విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ట్రినెక్సియా 2026 టెక్ ఫెస్ట్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా, ప్రపంచం గర్వించే గొప్ప ఆవిష్కర్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే ఆలోచనలు కలిగి ఉండాలని, ఉన్నత లక్ష్యాలతో కృషి చేయాలని సూచించారు. టెక్ ఫెస్ట్లో భాగంగా ఐడియాథాన్, ఈ-స్పోర్ట్స్,



టెక్ పల్స్, డీబగ్గింగ్ ఛాలెంజ్, బ్లిట్జ్ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీశారు.



విజేతలకు రూ. 25,000 నగదు బహుమతులతో పాటు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే కార్పొరేట్ సంస్థలు రావడం శుభప్రదం..



సూర్యాపేట ఏప్రిల్ 09:(విజన్ ఆంధ్ర) : కార్పొరేట్ సంస్థలు ప్రజల ముంగిటకే రావడం అభినంద నియమని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ పద్మావతి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సౌత్ ఇండియా పెయింట్స్ షో రూమ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆమె మాట్లాడుతూ పోటీ ప్రపంచములో కార్పోరేట్ సంస్థలు మారు మూల ప్రాంతాలలో ఏర్పాటుచేసి ప్రజలకు చేరువ అవుతున్నాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గృహ నిర్మాణములను ఆకర్ష నియమైన రీతిలో నిర్మి0చుటకు సౌత్ ఇండియా కంపెనీ వివిధ కలర్స్ అందుబాటులోకి తీసుక రావడం శు భప్రదం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్,డిసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు నాగుల వాసు, కొండపల్లి దిలీప్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ,కమదాన ఫిరోజ్ కుమార్ ,మంజుల,వర్ష, నకుల్ , డాక్టర్లు ఎన్ కార్తీక్ రావు, వినీషా,నాయకులు లక్షాది, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



లింగాల గణపురం ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో స్టేషన్ ఘనపురం శాసన సభ్యులు, కడియం శ్రీహరి జ.జ రోడ్డు మంజూరు చేయగా.., వాటిని గ్రామ సర్పంచ్ గాదెపాక విష్ణుకుమార్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జాంగిర్, వార్డు సభ్యులు శ్రీకాంత్, భాగ్య, హేమలత ,రాజేష్, మరియు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్ గార్లు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మేలు జరిగే విధంగా చూడాలి..

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**



సూర్యాపేట ఏప్రిల్ 09:(విజన్ ఆంధ్ర) : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట రూరల్ మండలం ఎర్కారం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తో కలిసి కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తదుపరి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 281 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, వడ్ల మిల్లులను కూడ గుర్తించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రావచ్చుని, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బేసిక్ మౌలిక సదుపాయాలైన వేయింగ్ మిషన్లు, మాయిశ్చరైజింగ్ మిషన్లు, త్రాగునీరు, టెంట్లు, వర్షాలు వస్తే అత్యవసరం పరిస్థితులలో టార్బలిన్ పట్టాలు, ట్యాజింగ్ మిషన్లు, సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో కాలిబర్ స్కేల్స్ ఏర్పాటు చేశామని, 2,3 మండలాలకు కలిపి ఒక ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ను ఏర్పాటు చేశామని , జిల్లాస్థాయిలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని దీనిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లాస్థాయిలో ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తారని అలాగే మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీని ఏర్పాటు చేశామని వీరు ఆయా మండలాల పరిధిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తారని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే కాంటాలు వేయాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆలస్యం లేకుండా 2,3 రోజుల్లో వరి ధాన్యానికి కాంటాలు పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పిఏసిఎస్ అధికారులను కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు మోహన్ బాబు, శ్రీధర్, జిల్లా కోపరేటివ్ అధికారి ప్రవీణ్, అధికారులు,మార్కెట్ డైరెక్టర్ అబ్దుల్ రహీం, పిఏసిఎస్ సూర్యపేట సీఈవో శ్యాంసుందర్ రెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, సింగారం వీరయ్య, పాల్వాయి వెంకటేష్, నాగరాజు, నవకాంతు,వేణు, పిఏసిఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో షరతులు వద్దు



ఖమ్మం,ఏప్రిల్ 09 ( విజన్ ఆంధ్ర ) : ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు రోడ్లపై పడిగాపులు కాస్తుంటే, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ముఖ్యంగా కొనిజర్ల , వైరా మండలాల్లో రైతుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. జిల్లాలో మొక్కజొన్న సాగు చేసిన రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన స్పందిస్తూ, ప్రభుత్వం తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి గింజనూ సేకరించాలని డిమాండ్ చేశారు. పెట్టుబడి పెరిగి, దిగుబడి ఆశించిన స్థాయిలో వచ్చినా, మార్కెట్లో సరైన మద్దతు ధర లేక రైతులు కుమిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో క్వింటాల్ మొక్కజొన్న ధర కేవలం రూ. 1700 నుండి 1800 వరకు మాత్రమే పలుకుతోందని, ఇది రైతులకు కనీస పెట్టుబడి కూడా రాని పరిస్థితిని కల్పిస్తోందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్కు తీసుకువస్తే, మార్క్ఫెడ్ అధికారులు ఫంగస్ మరియు సన్నాల పేరుతో కొర్రీలు పెడుతూ కొనుగోళ్లు నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో పంటను పరిశీలిస్తే నాణ్యత బాగానే ఉన్నప్పటికీ, అధికారులు కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మార్కెట్ చైర్మన్ స్వయంగా జోక్యం చేసుకుని, నాణ్యత పరీక్షల పేరుతో రైతులను వేధించకుండా చూడాలని ఆయన కోరారు. మరోవైపు ప్రకృతి ప్రకోపం రైతును మరింత ఆందోళనకు గురిచేస్తోంది. జిల్లాలో అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా కల్లాల్లో ఉన్న మక్కలు తడిసి ముద్దవుతున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో జాప్యం జరగడంతో, రైతులు తమ పంటను కాపాడుకోలేక తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని కోటేశ్వరరావు వివరించారు.

# రైల్వే సమస్యలపై ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ



ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 9 ( విజన్ ఆంధ్ర ) ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెండింగ్లో ఉన్న రైల్వే సమస్యలపై ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డ్ చైర్మన్, సికింద్రాబాద్ రైల్వే జీఎంలను కలిసిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) వికాస్ కుమార్ జైన్ ను కలిసి కీలక సమస్యలను వివరించారు. కొత్త రైల్వే లైన్లు, స్టేషన్ల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల పెంపుపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన లభించిందని ఎంపీ తెలిపారు.

**ప్రత్యామ్నాయ రైల్వే లైన్లు చేపట్టాల్సిందే..**

పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్ - మిర్యాలగూడ, డోర్నకల్ - గద్వాల రీ అలైన్మెంట్ల కోసం గతంలో పలు విజ్ఞాపనలు చేశామని, రైల్వే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారని గుర్తు చేశారు. సానుకూల స్పందన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయిపాలెం, మరిపెడ, మోతె మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. ఇందుకోసం వేగవంతంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ నుంచి న్యూ గొల్లగూడెం మీదుగా జాతీయ రహదారి అంశం ప్రస్తావన, భూ మార్పిడి పై విన్నపం రోడ్డు విస్తరణకు కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి అవసరమని, ఈ భూమికి బదులుగా ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 9,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చేందుకు సిద్ధమని వివరించారు. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్ల నుంచి దక్షిణ మధ్య రైల్వేకు 2025, నవం బర్ 14న ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

# యుద్ధం వినాశకారి శాంతి సౌభ్రాతుత్వం



ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 9( విజన్ ఆంధ్ర ) : ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యుద్ధం శాంతి కవిసమ్మేళ్లనం యడవల్లి శైలజ, మధు శ్రీ, పంజాల ఐలయ్య, కొత్తపల్లి కృష్ణ రావు ల అధ్యక్షతన నిర్వహించగా అతిధిగా లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచం ఒక కల్లోలత దిశగా ఉందని అగ్రరాజ్యం గా చేలామణి అయ్యే అమెరికా సామ్రాజ్య కాంక్ష తో సంపాదలున్న దేశాలపై పెత్తనం కోసం నియమాలు నిబంధనలు తుంగలో తొక్కి నిర్దయగా అప్రకటిత యుద్ధం ప్రకటించి వినాశనానికి హేతువగా నిలుస్తుందని ఒక దేశ సార్వాభౌమాత్వం పై కత్తులు దూయడం దేశాది పతులను చంపడం, ఎత్తుకెళ్లడం ఎంతటి పైశాచికమో గమనించలని కోరారు. యుద్ధం జరుగుతున్న చోట అశాంతి అలజడి, ఆకలి, ఆక్రందనలు ఆస్తులు నెలమట్టము కావడం చూస్తుంటే హృదయ విధారకంగా ఉంది. ఈ కష్టకాలం ఎవ్వరికీ రాకూడదు శాంతి విలసిల్లిన చోట అభివృద్ధి శరవేగంగా సాగుతుంది ఒకరి పై ఇంకొకరి పెత్తనం ఏమిటి ఐక్యరాజ్య సమితి వంటి వారు కల్పించుకొని యుద్దాలను నివారించాలి. అమెరికా పెత్తందారి విధానం అరికట్టాలి అని పిలుపునిచ్చారు. ఈ కవిసమ్మేళ్లనం లో ఆంజనేయులు, వీరబాబు, సీతాల నాయక్, మందుల వీరభద్రం, తిరునగరి శ్రీనివాస్, గోవిందు, వీరావేంకట రెడ్డి, లక్ష్మి నరసింహ చారి, వై రాజేందర్, రౌతు రవి, సంగమేశ్వర్ రావు, సంగయ్య, నల్ల కృష్ణ, రెంటల చిన్న హుస్సేన్, బోడ నాగేశ్వర్ రావు, శోభనాద్రి, సలాం, మలిశెట్టి కృష్ణ మూర్తి,అమర్ నాద్, ప్రసాద్ తదితరులు తమ కవితలు పాటల ద్వారా యుద్ధ భీభత్సము ను నిరసిస్తూ శాంతిని స్వాగతిశీచారు. కొత్తపల్లి కృష్ణారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు.

# పాడి గేదెల పథకం కొరకు ఈనెల 16వ తేదీ చివరి ఎస్సీ కార్పొరేషన్ అభ్యర్థులు అప్లై చేసుకోవాలి

**- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బి .విజయ భార్గవ్**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 09 ఏప్రిల్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలోాజ కార్యాచరణ ప్రణాళికా 2025-26 - పాడి గేదెల పంపిణీ పథకం దరఖాస్తు గడువు పొడగింపురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజ కార్యాచరణ ప్రణాళికా 2025-26 ద్వారా సిద్దిపేట జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి అమలు చేస్తున్న పాడి గేదెల పంపిణీ పథకం దరఖాస్తు గడువును ఈ నెల 16వ తేదీవరకుపొడిగించారు. ఈ మేరకు ఎస్సీ కార్పొరేష న్ ఈడీ దీ.విజయ్ భార్గవ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మీ-సేవ ద్వారా పొందిన ఆదాయ ధృవీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్ , ఫోటోలతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ జతపరచాల్సి ఉంటుంది. గేదెల పోషణకు కనీసం 10 గుంటల వ్యవసాయ భూమి ఉండాలని, ఒకవేళ భూమి లేని పక్షంలో గడ్డిని కొనుగోలు చేసి గేదెలను పోషించగల ఆసక్తి ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్ దరఖాస్తు పూర్తి చేసి, దరఖాస్తు కాపీతో పాటు ఇతర ధృవీకరణ పత్రాలని గ్రామీణ ప్రాంతాల వారైతే సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల వారైతే మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోసమర్పించాలని సూచించారు. అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోదనతో పాటు రుచికరమైన ఆహారం అందించాలి - జిల్లా కలెక్టర్ హరిత



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్ :09 ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోదనతో పాటు రుచికరమైన మద్యాహ్న బోజనము అందించాలని కమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. గురువారం వాంకిడి మండలంలో బెండారా గ్రామములోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనికి చేసి మద్యాహ్న భోజనం వంటశాలను, మూత్రశాలలు తరగతి గదులను, సందర్శించారు. ఈ విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక పరీక్షల తీరును పరిశీలించారు. కొందరు విద్యార్థులు గైర్హాజరు కావడాన్ని గమనించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నదని అన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని విద్యలో రానించాలన్నారు. గైర్హాజరౌతున్న విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి బడికి వచ్చెలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోదనతో పాటు రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమములో ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09,(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో ఏమైనా మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వేసవి అయినందున ఆరోగ్యం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వరాలపై కఠిన చట్టాల ప్రయోగం ఆందోళనకరం



ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 9 ( విజన్ ఆంధ్ర ) : సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఏ) ' ఉప చట్టం' కింద కేసు నమోదు చేసి, నోటీసు జారీ చేయడాన్ని సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.ఎస్. చక్రవర్తి తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై మాట్లాడే స్వరాలను కఠిన చట్టాల కత్తితో భయపెట్టే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి శుభ సూచికలు కావని ఆయన స్పష్టం చేశారు. పేదల పక్షాన నిలబడి, హక్కుల కోసం పోరాడే నాయకులు, ఉద్యమకారులపై కేసులు, నోటీసులు, ఒత్తిడులతో బలహీనుల చేసే ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విభేద స్వరాలు, విమర్శలు, ప్రజా చర్చలు సహజమని, వాటిని అణచివేయాలనే వైఖరి ప్రజాస్వామ్య వ్యవస్థలపైనే అనుమానాలు పెంచుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను లక్ష్యంగా చేసుకోవడం సమాజానికి మేలు చేయదని వ్యాఖ్యానించారు. పోటు రంగారావు వంటి ప్రజా నాయకులపై నమోదైన కేసులను పునర్విమర్శించి, అవసరమైతే ఉపసంహరించు కోవాలని టి.ఎస్. చక్రవర్తి డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలను అణచివేయడంపై దృష్టి పెట్టడం కంటే, ప్రజలు లేవనెత్తుతున్న అసలు సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని కోరారు. చట్టాలు ప్రజల రక్షణ కోసం ఉండాలి గానీ, ప్రజా స్వరాలను కట్టడి చేయడానికి ఆయుధాలుగా మారకూడదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలు, ఆవేదనలను వినిపించే వేదికలు బలపడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ హక్కులు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రజా చర్చలకు తగిన గౌరవం లభించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుందని, సమాజంలో శాంతి, న్యాయం, పరస్పర గౌరవం నిలవాలంటే వ్యవస్థలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని టి.ఎస్. చక్రవర్తి అన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్.



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ముందల గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి,గురువారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ సీళ్లను, పోలీసు బందోబస్తును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ అమరేందర్,ఎన్నికల విభాగం అధికారులు జయసుధ , రాణి తదితరులు ఉన్నారు.

# అనంతారం కిడ్నీ వ్యాధుల పై ఆరా తీసిన అడిషనల్ డి ఎం హెచ్ ఓ డా . సైదులు.

**- ఆర్ ఎం పి లు అప్రమత్తంగా ఉండాలి.**

**- అనుమతి లేని రక్త పరీక్షలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.**



జూలూరుపాడు ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల అనంతారం ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డీఎంహెచ్వో అనంతారం గ్రామ పంచాయతీలో ఇటీవల జరిగిన ప్రత్యేక గ్రామసభ లో కిడ్నీ వ్యాధుల తో గ్రామం లో ఎక్కువ మంది బాధపడుతున్నారు పలువురు చనిపోయారు. అని పలువురు గ్రామ ప్రజలు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే గ్రామ సభలోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తో ఫోన్ ద్వారా మాట్లాడారు వ్యాధులకు గల కారణాలు తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారలను ఆదేశించారు. ఆ కార్యక్రమంలో భాగంగా కిడ్నీ బాధితులతో మాట్లాడిన అడిషనల్ డి ఎం హెచ్ ఓ డా సైదులు మాట్లాడుతూ బాధితులకు తగు పరీక్షల ద్వారా వివరాలను సేకరిస్తామని కనీస సదుపాయాలు లేని తీసుకుంటూ సీజ్ చేశామని నివేదికను త్వరలోనే జిల్లా కలెక్టర్ గారికి అందిస్తామని డాక్టర్ సైదులు తెలిపారు.

# వెదురుతో తయారు చేసి కళాకృతుల వర్క్ షాప్ కు విద్యుత్తు సౌకర్యం కల్పిస్తాం జిల్లా కలెక్టర్ - హరిత



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్ :09 వెదురుతో తయారు చేసి కళాకృతుల కేంద్రానికి విద్యుత్తు సౌకర్యం కలిపించి కళాకృతులను తయారు చేసి వారికి ఉపాది కల్పించేల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరిత అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలంలోని సాలేగుడాలో సి. ఎస్. ఆర్ నిదులతో ఆర్. ఆర్. డి. ఎ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వెదురుతో తయారు చేసే కళాకృతుల వర్క్ షాప్ ను కలెక్టర్ హరిత సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్క్ షాప్ కు విద్యుత్తు సౌకర్యం కల్పించడంతో పాటు కళాకృతులను తయారు చేసి వారికి ఉపాది కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వెదురు కలపను మన జిల్లాలోని ప్రభుత్వ భూములు,అటవీ భుములల్లో సాగుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గతంలో వర్క్ షాప్ లో శిక్షణ పొందిన వారికి స్టై ఫండ్, కిట్స్, ట్రైనింగ్ సర్టిఫికెట్లు, ఇవ్వలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా మెదర సంఘం ప్రధానకార్యదర్శి రాపాల శ్రీనివాస్, చేతి వృత్తుల కళాకారులు,మహేందర్, నర్సయ్య, రాజేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలను పొందాలి..



సూర్యాపేట ఏప్రిల్ 09:(విజన్ ఆంధ్ర) : వినియోగదారుల మన్ననలను పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం బొమ్మ ఎక్స్ రోడ్ వద్ద శ్రీరామ సిమెంట్, ఐరన్ సిండికేట్ షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వసక్తిగా సంస్థను ఏర్పాటు చేసుకొని కొంతమందికి ఉపాధిని ఇచ్చినప్పుడే అభివృద్ధిలో ముందుకు వెళ్తారన్నారు. వినియోగదారుల మన్ననలను పొందినప్పుడే సంస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిరావు, సత్యనారాయణ రావు, ప్రభాకర్ రావు, రామారావు, రాచకొండ శ్రీనివాస్, శ్రీరామ ఐరన్ సిండికేట్ నిర్వాహకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 09 ఏప్రిల్ : సిద్ది పేట జిల్లా కేంద్రం లో గురువారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు నిర్వహించాలని అలాగే ఈవిఎం గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అధునాతన నాణ్యమైన వైద్య సేవలు..

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..**

**- మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత..**



సూర్యాపేట ఏప్రిల్ 09:(విజన్ ఆంధ్ర) : అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అధునాతన నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు ఉన్న అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అనంతుల అనుషతో కలిసి ఆమె సందర్శించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదూర ప్రాంతాలను హైదరాబాద్, విజయవాడ, వెళ్లకుండా 100 పడకల ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు అనంతుల అనూష మాట్లాడుతూ తమ హాస్పటల్ సర్జన్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, అందుబాటులో ఉన్నాయని, పేద ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలు అవసరమైన ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ శ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి, అయ్యప్ప ఆంజనేయ స్వామి దేవాలయంలో అనేక ధార్మికమైన సహాయ సహకారాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. దేవాలయానికి సహకరించే దాతలకు, భక్తులకు హాస్పిటల్లో రాయితీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ చైర్ పర్సన్ రేఖ జీవన్ గౌడ్, జితేందర్ రెడ్డి, డాక్టర్ జి, రాగిణి, డాక్టర్ అఖిల్, డాక్టర్ చంద్రశేఖర్, రెంటాల సతీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సామాజిక అభ్యున్నతికి కృషి చేయాలి

ఖమ్మం అర్బన్,ఏప్రిల్ 9 ( విజన్ ఆంధ్ర ) : విద్యార్థులు సామాజిక అభ్యున్నతి కి తమ వంతు గా కృషిచేయాలని ప్రజ్వల యాంటీ ట్రాఫికింగ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ ప్రతినిధి సురేష్ బాబు అన్నారు. గురువారంనాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో గురువారం ఉమెన్ సేఫ్టీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలికల అక్రమ రవాణా నివారణ చర్యలు అనే అంశంపై విద్యార్థులకు ఉన్నత విద్యా శాఖ ఆదేశాలతో ప్రత్యేక అవగాహన సదస్సు ను నిర్వహించారు. భారత్ లాంటి దేశాల్లో పేదకుటుంబాల బాలికలను ఎక్కువగా మోసం చేస్తున్నారని విద్యార్థులు సామాజిక బాధ్యతతో నివారణ చర్యల్లో ముందుండాలనిసూచించారు



.అదేవిధంగా ఎయిడ్స్ నివారణా అవగాహన ప్రచార దినోత్సవం సందర్భంగా మంచుకొండ పీహెచ్.సి వైద్యులు డా.దిలీప్ ఎయిడ్స్ నివారణ , హెపటైటిస్ హెచ్.ఓ.వి వ్యాక్సిన్ల పై అవగాహన చైతన్యాన్ని కలిగించారు.వార్షిక విద్యా సంవత్సరం ముగింపు దశలో ఉన్న సందర్భంగా వివిధ విభాగాలు పలు విస్తృతోపన్యాసాలు, క్షేత్ర పర్యటనలు జరిపారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహమ్మద్ జాకిరుల్లా తెలిపారు. మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో దిక్రిస్పర్ టెక్నాలజీ పై మహబూబాబాద్ కళాశాల బాటని అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అనిల్ కుమార్ ప్రసంగించారు.కళాశాల బాటని,-బయోటెక్నాలజి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు బయో కంట్రోల్ ల్యాబోరేటరి,ఐ.టి హబ్ లను సందర్శించారని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి ,డా.శ్రీనివాస్,ఐ.క్యూ.ఏసి కోఆర్డినేటర్ డా.సునంద ,డా.గౌసియా, డా.అనితకుమారి ,మాధవి,అనురాధ డా.సర్వేశ్వరరావు, రవికుమార్.గుప్త నరసింహారావు, వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు

# లయన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు అందుకున్న డా.ఈ.సూర్యనారాయణ



హైదరాబాద్, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : గత 4 ఏళ్లుగా డిస్టిక్ 320-ఎ, క్లబ్ అభివృద్ధికి, సమాజానికి అందించిన సేవలను గుర్తించి లయన్ డా.ఇ.సూర్యనారాయణ మాస్టర్ కు లయన్ ఇంటర్ నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్ ప్రెసిడెంట్ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320-ఎ 10వ వార్షిక కన్వెన్షన్ సమావేశం జిల్లా గవర్నర్ లయన్ డా.జి.మహేందర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య ఆతిథులుగా లయన్ మగేష్, ఇంటనేషనల్ డైరెక్టర్, లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ లయన్ జి.బాబురావు, గ్యాట్ ఏరియా లీడర్ లయన్ ఆర్.సునిల్ కుమార్, 1వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సురేష్ జిజ్ఞాని, 2వ డిస్ట్రిక్ట్ గవర్నర్, లయన్ డా.కె.శశికాంత్, కన్వెన్షన్ చైర్ పర్సన్ లయన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ జూలూరి రఘు హాజరయ్యారు. నారాయణ మాస్టర్ కు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్ సర్టిఫికెట్ 2025-26ను లయన్ బాబురావు లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా లయన్ డా.ఈ.సూర్య నారాయణకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ ట్రెజరర్ లయన్ టి.నైనాదేవి, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ సుధాకర్, సెక్రటరి లయన్ మహేష్, క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అభయ బంజార చార్టర్ మెంబర్ లయన్ డా.ఎస్.కోటేశ్వర రావు, డిస్ట్రిక్ట్ ఇన్నర్ క్యాబికెట్ అడిషనల్ సెక్రటరి లయన్ పి.ఉమా శంకర్ రెడ్డి, డిస్టిక్ డైరెక్టరి చీఫ్ ఎడిటర్, లయన్ ఎస్.పవన్ కుమార్ లు అభినందలు తెలియజేశారు.

# మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-టీజీఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి**



విజన్ ఆంధ్ర బ్యూరో. సంగారెడ్డి (09:ఏప్రిల్ )మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం లక్ష్యమని టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లాలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో ( బి బి బి పి ) పథకం కింద ప్రత్యేక కార్యక్రమం టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. .ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా అన్నారు. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా అని తెలిపారు. .జిల్లా కలెక్టర్ శ్రీ ప్రావీణ్య మాట్లాడుతూ, బేటి బచావో బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ బ్యూటీషియన్ శిక్షణల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ,డీసీపీవో రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు రమేష్, అశ్విన్, నాయకులు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే చోట వేధిస్తే సమాచారం ఇవ్వండి

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) :



నారాయణపేట జిల్లా కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పనిచేసే చోట మహిళలను ఎవరైనా వేధించినా, శారీరకంగా లేదా మానసికంగా ఇబ్బందులకు గురిచేసినా, అలాగే సోషల్ మీడియా ద్వారా హరాస్మెంట్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు చేనప్ప, బాలరాజు మాట్లాడుతూ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఉద్యోగ స్థలంలో మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. బాధితులు నేరుగా 8712670398 నంబర్‌కు సమాచారం ఇవ్వవచ్చని పేర్కొన్నారు. అలాగే, మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఏ చిన్న సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారికి గోప్యతతో పాటు పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు జ్యోతి, కవితతో పాటు అంగన్వాడీ టీచర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదు.. ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు..

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు "ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు" విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధానం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు బాధితుల నివాసానికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదు రాయలేని పరిస్థితుల్లో పోలీసులే బాధితుడి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి, చదివి వినిపించి సంతకం తీసుకొని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రతిని అందజేస్తారు. ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు మరియు బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారు. అవసరమైతే ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారు. పోలీసులు సంఘటన స్థలాన్ని రక్షించి, సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే ప్రారంభిస్తారు. ఈ విధానం వల్ల ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవుతుంది, ఆలస్యం తగ్గుతుంది, అలాగే బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది తగ్గుతుంది. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించు కొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. నారాయణపేట జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.

# జోగినీలకుపునరావాసం కల్పించాలనిమంత్రికివినతి.



ఊట్కూర్, ఏప్రిల్ 9 ( విజన్ ఆంధ్ర) : జోగినిలకు ప్రభుత్వం పునరావాసం కల్పించాలని కోరుతూ రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి ఓ యం ఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో జోగినీలు చాలామంది ఇండ్లు భూమి పెన్షన్ పునారావాసం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివిధ పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం అర్హులైన జోగిని లందరికీ న్యాయం చేస్తూ వారి పిల్లలకు చేయూత అందించి ప్రభుత్వం అన్ని రకాలుగా జోగినీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జోగిని వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నామని జోగిని ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు డి. యజ్ఞేశ్వర్,రెడ్డి, మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, అధ్యక్షులు కొక్కు లింగం, వార్డు సభ్యులు కొక్కు మల్లేష్, పల్లె అనిల్ రెడ్డి, ఓ యం ఐఎఫ్ మండల కోఆర్డినేటర్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# లక్షలు ఖర్చుపెట్టి భోజనాలు పెట్టేవారు ఆలోచించండి

**- ప్లాస్టిక్ ప్లేట్ల కంటే మోదుగు ఆకులు లేదా అరిటాకులో భోజనాలు పెట్టించండి.**

**- సమాజం ఆరోగ్యంలో మీ వంతు సహకారాన్ని అందించండి .**



జూలూరుపాడు ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర )ఆరోగ్య జీవన యాత్ర బృందం సభ్యులు జూలూరుపాడు మండలంలోని ప్రజలకు ఒక ప్రత్యేక ఆదర్శంగా నిలవబోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో ఆరోగ్య జీవన యాత్ర సభ్యులు గత కొంతకాలంగా ప్లాస్టిక్ నివారణపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు నిత్యం వాకింగ్ యోగ చేస్తున్న సభ్యులు ఆహారపు అలవాట్లను సైతం మార్చుకోవాల్సిందిగా సూచిస్తూ పాటిస్తున్నారు ఈ క్రమంలో మండల వ్యాప్తంగా ఎక్కడ విందు జరిగినప్పటికీ స్టీల్ ప్లేట్లను వెంటబెట్టుకొని మరి వెళు తున్నారు అక్కడ స్టీల్ ప్లేట్లలో అన్నం తింటూ పేపర్ ప్లేట్లు అన్నం తింటే జరిగే నష్టాలను విందు కార్యక్రమానికి వచ్చిన వారికి వివరిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్లాస్టిక్ ప్లేట్లలో తినడం వల్ల క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందనే వార్తలు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి అయితే ఆరోగ్య జీవన యాత్ర సభ్యులు కూడా విందు కార్యక్రమాలు ఏర్పాటు చేసే యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నారు లక్షల ఖర్చు పెట్టి భోజనాలు పెడుతున్నప్పటి కీ ఆకులతో తయారుచేసిన ప్లేట్లలో కానీ అరిటాకుల ను కానీ ఉపయోగించి పెట్ట వలసింది గా విజ్ఞప్తి చేస్తున్నారు అంత ఖర్చు పెట్టి ప్లాస్టిక్ ప్లేట్ల లో భోజనం పెట్టడం వల్ల కలిగే దుష్ప్రయోజనాలను కొనితెచ్చుకోవటమే అవుతుందనేది విజ్ఞప్తి చేస్తున్నారు ఇప్పటికైనా విందు ఏర్పాటు చేసే యజమానులు ఖర్చుకు వెనకాడకుండా మోదుగు ఆకులతో తయారుచేసిన విస్తర్లు కానీ అరటి ఆకులు కానీ ఉపయోగించాలని కోరుకుంటున్నారు.

# సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 09,(విజన్ ఆంధ్ర) : సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఎల్.పి.జి. సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు, పైప్‌లైన్ సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, అనుమతుల ప్రక్రియను సరళీకరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులకు సంబంధించిన అనుమతులను 24 గంటలలో మంజూరు చేసే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ఆలస్యం అయితే 'డీమ్డ్ పర్మిషన్ గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించిన రెంటల్/లీజ్ ఛార్జీలను తాత్కాలికంగా మాఫీ చేయడం జరిగిందని, పనుల వేగవంతానికి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలకు 24 గంటల పని సమయం, శబ్ద కాలుష్యం నిబంధనలను పాటించేలా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పి.ఎన్.జి., ఎల్.పి.జి. మధ్య సమన్వయాన్ని పౌరసరఫరాల శాఖ సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూచట్టాలపై అవగాహన కలిగిఉండాలి.



ఊట్కూర్, ఏప్రిల్ 9 ( విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట జిల్లాచీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ అన్నారు. గురువారం ఊట్కూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించబడ్డాయనిఅన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని ప్రజలు చట్టాలపై అవగాహన కలిగినప్పుడే నిర్భయంగా తమ హక్కులను సాధించుకుంటారని అన్నారు. ప్రజలు వైద్య, న్యాయ సేవలు పొందేందుకు ఉచిత న్యాయ సేవా సలహాల కోసం సంప్రదించాలన్నారు. ఎస్సీ ఎస్టీ లకు ఉచితంగా బీసీలకు 3 లక్షల లోపుఆదాయం ఉన్నవారికి ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చుఅన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని చట్టాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సంతోషి, భవాని, ఏఎస్ఐ సంజీవయ్య, హెల్త్ సూపర్వైజర్ మణిమాల, పారాలీగల్ వాలంటీర్లు హాజమ్మ, నారాయణ, ఉమా, వర్ష శోభ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యం సమాజానికి ఉత్తేజం కలిగించాలి

**- ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్**



ఖమ్మం , ఏప్రిల్ 9 ( విజన్ ఆంధ్ర ) : తెలుగు భాషను పరిరక్షిస్తూ సాహిత్యం సమాజానికి ఉత్తేజం కలిగించాలని ఆంధ్రప్రదేశ్ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మండలి బుద్ధ ప్రసాద్ం కోరారు. బుధవారం వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరిగిన కీర్తిశేషులు మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాహిత్య సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించిన మండల్ వెంకటకృష్ణారావు అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అండదండలతో జరిపించారని కొనియాడారు. తెలుగు భాష ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని దానిని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. తెలుగు భాష పరిరక్షించేందుకు కృషి చేయడమే మండలి వెంకటకృష్ణకు నివాళు లర్పించడమని ఆస్ఫూర్తితో శత జయంతి ఉత్సవా లు నిర్వహిస్తున్నామన్నారు. ఖమ్మం అంటే డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు గుర్తుకొస్తారని ఆయన రాసిన కవితలను ఆయన వినిపించారు. ఈ సభకు వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వెంకటస్వామి నాయుడు అధ్యక్షత వహించగా ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షులు డాక్టర్ గుత్తికొండ సుబ్బారావు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జివి పూర్ణచందు నామవరపు కాంతి శ్వరరావు బుక్క సత్యనారాయణ గాజుల భారతి తిరునగర్ శ్రీనివాసరావు తోటపల్లి సృజన్ కుమార్ మంత్రి ప్రగడ శ్రీనివాసరావు, రామడుగుల లెనిన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని వెంకట కృష్ణయ్య సేవలను కొనియాడారు. ఈ సభలో రచయితలు హుస్సేన్, వీరబాబులను ఘనంగా సత్కరించారు అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనం అలంరారించింది.

## పేకాట పై పోలీసుల దాడి 7 మంది పట్టివేత

**- నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి**



నారాయణపేట ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మన్‌పాడు గ్రామంలో పేకాట ఆడుతున్న వారిపై రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ. 4,330 నగదు, 4 సెల్ ఫోన్లు, 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి ఈ ఘటనపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి తెలిపారు.

## ఈ వి ఎం గోదాం వద్దా పటిష్టమైన బద్రత చర్యలు జిల్లా కలెక్టర్: హరిత



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్ : 09 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదాం వద్ద పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటామని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదాంను నెలవారి తనిఖీలో భాగంగా కలెక్టర్ సందర్శించారు. గేటుకు సీలుతో వేసిన తాళం సి. సి. కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ. వి. ఎం. గోదాం వద్ద సి,సి కెమెరాల పర్యవేక్షణతో పాటు పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమములో ఎన్నికల విభాగం అధికారులు జమిల్ శ్యాంలాల్, ముసాఫిర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్రిజ్ విరాళం

**- సేవా కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంగా 18 వ డివిజన్ లో గల ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్రిజ్‌ను విరాళంగా అందజేశారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఔషధాలు, టీకాలు మరియు ఇతర వైద్య అవసరాల నిల్వ కోసం ఈ ఫ్రిజ్ ఉపయోగపడుతుందని క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ బొక్క శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ట్రెజరర్ లయన్ పగడాల నగేష్, ప్రోగ్రాం చైర్‌పర్సన్ లయన్ డి. బాబురావు కూడా మాట్లాడి, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రీజన్ చైర్‌పర్సన్ లయన్ సాతులూరి సత్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ బి. సక్ర, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ ఎం. రాజేశ్వర్ రావు, లయన్ టి. శరత్ బాబు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆసుపత్రి తరఫున డాక్టర్ రాము, హెడ్ నర్స్ శ్రీమతి శంకరమ్మ లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫ్రిజ్ ద్వారా ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హిమశ్రీ, , జమలయ్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం ఎప్పటికప్పుడు ముందుండి సేవలందిస్తున్నందుకు స్థానికులు అభినందనలు తెలియజేశారు.

# రామవరంలో కిన్నెరసాని నీటి సంక్షోభం

**- పంపు హౌజ్‌ను సందర్శించిన కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ**

**- శాశ్వత పరిష్కారానికి చర్యలు అవసరం**





కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : గత వారం రోజులుగా రామవరం ప్రాంతంలో కిన్నెరసాని నీటి సరఫరా పూర్తిగా అంతరాయం కలగడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎండాకాలం వేడి తీవ్రత పెరుగుతున్న తరుణంలో తాగునీటి కొరత మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రతి రోజు నీళ్లు వస్తాయనే ఆశతో ఎదురుచూస్తున్న ప్రజలకు నిరాశే మిగులుతుండగా, సమస్య రోజురోజుకు మరింత తీవ్రమవుతోంది. పైప్‌లైన్‌లలో లీకేజీలు ఒకచోట కాకుండా పలు ప్రాంతాల్లో ఏర్పడటం, వాటి మరమ్మత్తులు పూర్తయ్యేలోపే మరోచోట సమస్యలు తలెత్తడం వల్ల నీటి సరఫరా వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోంది. తాజాగా పంపు హౌజ్‌లోని ప్రధాన మోటార్ పనిచేయకపోవడంతో ఈ రోజు ఉదయం రావాల్సిన నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారం కోసం 15వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ రామవరం కాంగ్రెస్ నాయకులతో కలిసి కిన్నెరసాని పంపు హౌజ్‌ను సందర్శించారు. అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, సమస్యల మూల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. పంపు హౌజ్‌లో పనిచేస్తున్న ఆపరేటర్లు ఇప్పటికే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న విషయాన్ని ఆమె గమనించారు. అయితే, వ్యవస్థలో పలు లోపాలు ఉన్నాయని గుర్తించారు. ముఖ్యంగా స్టాండ్‌బై మోటార్ లేకపోవడం పెద్ద లోపంగా ఉందని పేర్కొన్నారు. ప్రధాన మోటార్ దెబ్బతిన్నప్పుడు వెంటనే నీటి సరఫరా నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుకే ప్రధాన మోటార్‌తో పాటు స్టాండ్‌బై మోటార్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వాటర్ ట్యాంక్‌లలో ఎప్పటికప్పుడు తగినంత నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, మోటార్ల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు. నీటి సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించకపోతే సమస్య మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా, నూతనంగా నిర్మాణంలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంక్‌కు రెండు 25 హెచ్‌పీ సామర్థ్యం గల మోటార్లను ఏర్పాటు చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరమని తెలిపారు. ఈ సమస్యను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ హామీ ఇచ్చారు. ప్రజలకు నిరంతర నీటి సరఫరా కల్పించడం తమ ప్రాధాన్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భనలో రామవరం ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అలాగే ఆరు డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**- పనులు వేగవంతం చేయాలి అధికారులకు ఆదేశాలు.**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : కొత్తగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కొత్తగూడెంలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం కేటాయించిన స్థలంలో జరుగుతున్న పనులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో జరుగుతున్న లెవెలింగ్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ద్వారా భవనాల రూపకల్పన, విభాగాల వారీగా ఏర్పాటు చేయనున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అందించనున్న తరగతి గదులు, లైబ్రరీలు, బ్లాక్ రహదారులు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై వివరాలు తెలుసుకున్నారు... నిర్మాణ పనులు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్ర సామగ్రి ఏర్పాటు చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అత్యుత్తమ సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్స్‌లో స్టేపెడోటమీ సర్జరీలు

**- 2 వేల మందికి తిరిగి వినికిడి**



హైదరాబాద్, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : వినికిడి సమస్యతో బాధపడుతున్న 2 వేలకు మందికి పైగా రోగులకు కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్‌లో ప్రముఖ ఈఎన్టీ వైద్యుడు డాక్టర్ ఎన్. విష్ణు స్వరూప్ రెడ్డి అడ్వాన్స్‌డ్ మైక్రో ఇయర్ సర్జరీ(స్టేపెడోటమీ) ద్వారా ఈ చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభినవ్ జోషి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సాధారణ కేసుల నుంచి క్లిష్టమైన కేసుల వరకు చికిత్స అందించినట్లు చెప్పారు. ముఖ్యంగా ఒటోస్క్లెరోసిస్ అనే వ్యాధి వల్ల వచ్చే వినికిడి లోపానికి ఇది మంచి పరిష్కారమని చెప్పారు. డాక్టర్ రెడ్డి చేసిన తొలి 1,000 శస్త్రచికిత్సల వివరాలు 2019లో అంతర్జాతీయ ఈఎన్టీ సదస్సులో ప్రదర్శించబడ్డాయని తెలిపారు. తరువాత 2021లో యూకేలోని ప్రముఖ మెడికల్ జర్నల్‌లో ప్రచురించబడ్డాయని చెప్పారు. ఇవి భారత్‌లో జరిగిన అతిపెద్ద శస్త్రచికిత్సల సిరీస్‌లలో ఒకటిగా గుర్తింపు పొందాయని తెలిపారు. ఈ గుర్తింపు తర్వాత దేశం నలుమూలల నుంచి, విదేశాల నుంచి కూడా రోగులు వస్తున్నారని తెలిపారు. గత 6 ఏళ్లలో మరో 1,000కి పైగా శస్త్రచికిత్సలు విజయవంతంగా జరిగాయని తెలిపారు.

# జెనోమిక్స్ సీడ్స్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు

**- భారీ దిగుబడులపై ఆశలు**

భూధాన్ పోచంపల్లి మార్చి 8 విజన్ ఆంధ్ర భూదాన్ పోచంపల్లి మండలం గౌస్కొండ గ్రామం లో రైతుల కోసం జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు నూతన వంగడాలపై రైతులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని ఈ కార్యక్రమంలో ప్రముఖులు సూచించారు. ఈ సందర్భంగా గౌస్కొండకు చెందిన రైతు మర్రి ప్రభాకర్ రెడ్డి తన వ్యవసాయ పొలంలో నాలుగు ఎకరాలు జెనోమిక్స్ సీడ్స్ వరి +ఠ202 రకం సాగు చేసి మంచి ఫలితాలు సాధించారు. పంటలో ఒక్కొక్క కంకి 400 గింజలు ఉన్నాయని ఎకరాకు 45 గంటల దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు వ్యక్తం చేశారు. రైతు విజయం గురించి కంపెనీ ప్రతినిధులు యావీ ఖ.గోపి, పాండాల మధు ఆధ్వర్యంలో అతనిని ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది రైతులు హాజరై కొత్త వంగడాలపై అవగాహన పొందారు. ఈ సదస్సులో భారత్ ఫర్టిలైజర్స్ డీలర్ మర్రి ప్రకాష్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు ఇతరులు పాల్గొనడం జరిగింది.

# మిషన్ భగీరథ పంపింగ్ హౌస్ కు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పనులు పూర్తి

**- ఏ డీ ఇ, ఎం రవికుమార్.**

**- కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన అనంతారం సర్పంచ్ కోర్స రమేష్**



జూలూరుపాడు ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం అనంతారం గ్రామ పంచాయతీ నందు మిషన్ భగీరథ పంపింగ్ హౌస్ కొరకు విద్యుత్ శాఖ ప్రత్యేకంగా ఒక పవర్ లైన్ ఏర్పాటు చేసి దానికి నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. అనంతారం గ్రామ పంచాయతీ నందు డి ఎం ఎఫ్ టి ద్వారా నల్లబండ బోడు పంచాయితీ మరియు గాంధీనగర్ పంచాయతీలకు మిషన్ భగీరథ ప్రాజెక్టు నీళ్లు పంపింగ్ ద్వారా పంపు చేసేందుకు 90 వేల లీటర్ల సంప్ హౌస్ నిర్మాణం చేశారు ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ సంపు హౌస్ ద్వారా నీళ్లు పంప్ చేయడానికి రెండు 12 హెచ్పి మోటార్ల ను వాడునున్నారు. పంప్ హౌస్ ల వద్ద విద్యుత్ సరఫరా లో అంతరాయం కలిగి నీటి పంపింగ్ కు అంతరాయం కలగకుండా ఉండేందుకు డంపింగ్ హౌస్ ల వద్ద ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఏ డీ ఇ ఎం. రవికుమార్ ఎఇ ప్రవీణ్ తెలిపారు. ఈ నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను 9 వ తేదీ గురువారం ఆనంతారం సర్పంచ్ కోర్సా రమేష్ కొబ్బరికాయ కొట్టి ట్రాన్స్ఫార్మర్ ను స్విచ్ ఆన్ చేశారు. మిషన్ భగీరథ(డీ ఎం పీ టీ ) ఏ ఇ కిషోర్ మాట్లాడుతూ 90 వేల లీటర్ల పంప్ పనులు తుది దశ కు చేరుకున్నాయి అని త్వరలోనే భగీరథ నీటి ని నల బండ్ల బోడు, గాంధీనగర్ , పంచాయతీల కు మోటర్ల ద్వారా నీటి నీ పంపింగ్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ డి ఈ ఎం రవికుమార్, ఏ ఈ జి ప్రవీణ్, లైన్మెన్ లు నాగరాజు,భాస్కర్ డంపింగ్ హౌస్ సూపర్వైజర్ సుబ్బారావు మరియు తదితర గ్రామ ప్రజలు ఉన్నారు.

# చదువు దెబ్బ, భోజనం దారుణం

**- ఆవాస విద్యాలయాల తనిఖీలో లోపాలపై కలెక్టర్ ఆగ్రహం**

**- ఎంఈఓకు షోకాజ్ నోటీస్ ఆదేశం**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : జిల్లా కేంద్రంలోని పాతకొత్తగూడెంలో ఉన్న సమగ్ర శిక్ష పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయం మరియు పట్టణ బాలుర ఆవాస విద్యాలయం (యూఆర్ఎస్)లను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో పలు లోపాలు బయటపడటంతో కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులపై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ నేరుగా ఏడవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం నాణ్యత, విద్యా పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పరీక్షించగా, విద్యార్థుల ప్రదర్శన తక్కువ స్థాయిలో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు సరిగా చదవలేకపోవడానికి గల కారణాలపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన కలెక్టర్, బోధనలో లోపాలు ఎందుకు ఉన్నాయో వివరణ కోరారు. పట్టణ పరిధిలో ఉన్న పాఠశాలల్లో ఈ స్థాయి ఫలితాలు రావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అవసరమైన సరుకులు తగినంతగా లేకపోవడాన్ని గమనించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరఫరాలో లోపాలు ఎందుకు ఉన్నాయో సంబంధిత అధికారులను నిలదీశారు. అనంతరం కిచెన్‌ను పరిశీలించినప్పుడు పరిశుభ్రత లోపాలు బయటపడటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని కఠినంగా హెచ్చరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ కాంట్రాక్టు పద్ధతిలోనే విధులు నిర్వహిస్తున్నట్లు గమనించారు. ఈ పరిస్థితుల్లోనూ విద్యార్థుల అభ్యాసంపై ప్రభావం పడకుండా బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ విద్యాలయాల్లో వీధి బాలలు, రక్షించబడిన బాలలు, డ్రాప్ అవుట్ బాలలు చదువుతున్నందున వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే పర్యవేక్షణలో స్పష్టమైన లోపాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ రాంబాయి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తికి అడుగులు

**- అశ్వారావుపల్లిలో సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, ఏప్రిల్09(విజన్ ఆంధ్ర): గురువారం రఘునాథపల్లి మండలంలోని అశ్వారావుపల్లి గ్రామ పరిధిలో ప్రతిపాదించిన సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ కు సంబంధించి స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఏర్పాటుకు కేటాయించిన భూమి పరిస్థితిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని తక్షణమే శుభ్రపరిచి, చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు.సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ద్వారా పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు.ఈ పరిశీలనలో ఆర్డీఓ గోపీరాం, డీఆర్డీఏ వసంత, రెడ్కో అధికారులు, వెండర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి

**- బాలల భద్రత, విద్య, ఆరోగ్యంపై సమగ్ర చర్యలు కలెక్టర్ అంకిత్**

**- చైల్డ్ రైట్స్‌పై ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షా సమావేశం నిర్వహణ**




కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, బాలల భద్రత అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం గురువారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల కమిషనర్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో మత్తు పదార్థాల నియంత్రణ, మరుగుదొడ్ల వినియోగం, బాల్య వివాహాల నివారణ, లింగ నిర్ధారణ కేసుల అరికట్టడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి కమిషన్ దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యతను వివరించిన ఆమె, పిల్లల పోషకాహారం మరియు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ములకలపల్లి ధర్మన్న నగర్‌లో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం గమనించామని, అటవీ శాఖ అనుమతుల సమస్యల నేపథ్యంలో అవసరమైతే కంటైనర్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సూచించారు. సీజనల్ సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వ్యవసాయ కూలీల పిల్లల సమస్యల పరిష్కారానికి అంతర్రాష్ట్ర సమన్వయం అవసరమని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో బాలసదన్ ద్వారా పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటూ, 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పిల్లల సమస్యలపై తక్షణ స్పందన అందిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి వరకు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోందన్నారు. జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణతలో బాలికలు ముందంజలో ఉన్నారని పేర్కొన్న ఆయన, గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలల్లో పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 23 తరువాత బడిబాట కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో డ్రాప్ అవుట్‌లపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. పాఠశాలలు, కళాశాలల పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని వివరించారు. మధ్యాహ్న భోజన పథకంపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సికిల్ సెల్ అనీమియా నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి హెల్త్ క్యాంపుల ద్వారా కేసులను గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాల నివారణతో పాటు గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గిరిజన అటవీ ప్రాంతాల్లో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'ఆపరేషన్ స్మైల్', 'ముస్కాన్' కార్యక్రమాల ద్వారా గల్లంతైన పిల్లలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 2023, 2024, 2025 సంవత్సరాలకు సంబంధించిన కేసుల వివరాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్‌కు వివరించారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి బాలుడికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కట్టుబడి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. అనంతరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాలు, తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కమిటీ సభ్యులు కంచికచర్ల వందన గౌడ్, చందన, అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత, వచన్ కుమార్, భరత రాణి, సుమిత్ర దేవి, సాధిక్ భాష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి స్వర్ణలత లెనినా, ఖమ్మం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజేత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి కన్నయ్య ను ఆస్వాదించిన సీపీఐ జిల్లా కార్యదర్శి సీనియర్ నేత ఎస్ కె షబ్బీర్ పాషా.



జూలూరుపాడు ఏప్రిల్ 9( విజన్ ఆంధ్ర ) జూలూరుపాడు మండలం కంచర్ల రాజు కుమారుడి అన్న ప్రసన్న కార్యక్రమానికి పాల్గొని ఆశీర్వదిస్తున్న సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా జూలూరుపాడు మండలం వెంగ న్నపాలెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నేత కంచర్ల రాఘవేంద్రరావు కుమారుడి అన్న ప్రసన్న కార్యక్రమం స్థానిక ఆర్కే ఫంక్షన్ హాల్లో నిర్వహించారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పాల్గొని వారి కుటుంబ సభ్యుల ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో వారి వెంట ఏ ఐ వై ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జార్పుల ఉపేందర్ సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.